


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 61 | 13-05-2026 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

- సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు
- ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే
- అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ
- లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు పెట్టండి
- కలెక్టర్లకు సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు

ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు.







## తమిళ సిఎం విజయ్ సంచలన నిర్ణయం

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు, దేవాలయాలు, బస్‌స్టాండ్స్‌కి 500 మీటర్ల దూరంలో ఉన్న 717 వైన్ షాపులన్నింటినీ క్లోజ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ దుకాణాలను రెండు వారాల్లోగా మూసివేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత విజయ్ జారీ చేసిన తొలి ఉత్తర్వు ఇది. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలో టాస్మాక్ 4,765 మద్యం దుకాణాలను నిర్వహిస్తోంది.

2



## తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జెసిడి ప్రభాకర్

తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా టీవీకే ఎమ్మెల్యే జేసీడీ ప్రభాకర్ మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీవీకేకు చెందిన మరో ఎమ్మెల్యే రవిశంకర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు ప్రోటెం స్పీకర్ ఎంవీ కరప్పయ్య తెలిపారు.

2




## నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

### పేపర్ లీక్ వ్యవహారంతో ఎన్‌టిఏ నిర్ణయం

### సిబిఐ విచారణకు ఆదేశించినట్లు వెల్లడి

జాతీయ అర్హత పరీక్ష నీట్ యూజీ-2026ను రద్దు చేసారు. పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి.

2



## హైకోర్టును ఆశ్రయించిన బండి భగీరథ్

2

2



## నీట్ పేపర్ లీకేజీకి కేంద్రానిదే బాధ్యత

## నీట్ పేపర్ లీక్ కేసు 13మందిని అరెస్ట్ చేసిన పోలీసులు

**జైపూర్, అక్షరకలం ప్రతినిధి**

రాజస్థాన్‌లోని సికార్‌లో నీట్ పేపర్ లీక్ కేసు వ్యవహారంలో 13 మందిని పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వీరిని పోలీసులు విచారిస్తున్నారు. 'గెస్ పేపర్' పేరుతో మార్కెట్‌లోకి ఈ నీట్ ప్రశ్నాపత్రం వచ్చింది. ప్రభుత్వం నిర్వహించిన ప్రశ్నాపత్రంతో ఈ 'గెస్ పేపర్' 100 శాతం సరి పోలినట్లు అధికారులు గుర్తించారు. అలాగే మే 3వ తేదీన ఈ నీట్ పరీక్ష నిర్వహించగా.. అంతకు ముందే ఈ పరీక్ష పేపర్ లీక్ అయినట్లు అధికారులు ధృవీకరించారు. ఈ ప్రశ్నాపత్రం రూ. 20 వేల నుంచి రూ. 2 లక్షల వరకు విక్రయించినట్లు గుర్తించారు. కేరళలోని ఒక ఎంబీబీఎస్ విద్యార్థి వద్ద ఈ పేపర్ లీక్ అయినట్లు పోలీసులు కనుగొన్నారు. మే 1వ తేదీన సికార్‌లోని స్నేహితుడితో ఎంబీబీఎస్ విద్యార్థి ఈ ప్రశ్నాపత్రం పంచుకున్నట్లు తెలుస్తుంది. ఆ తర్వాత కోచింగ్ సెంటర్లు, అభ్యర్థులకు ఈ పేపర్ లీక్ అయినట్లు సమాచారం.నైల్ పరీక్షల్లో అసలు ప్రశ్నాపత్రంలోని 140 ప్రశ్నలు సరి పోలాయి. ఈ 140 ప్రశ్నలు సోషల్ మీడియాలో విస్తృతంగా వైరలయ్యాయి. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ఈ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

## ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

- బ్రిటిష్ హయాంలో నరక కూపాలుగా జైళ్లు
- తానూ ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లి వచ్చా
- చంచల్‌గూడాలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభంలో గవర్నర్

స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమానవీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైల్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుందన్నారు.



వార్త 2లో

## గుడులు, బడుల వద్ద మద్యం షాపుల తొలగింపు

### సిఎంను అభినందిస్తూ విశాల్ పోస్ట్

**చెన్నై,**

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తీసుకున్న సాహసోపేత నిర్ణయంపై సినీ నటుడు విశాల్ ప్రశంసల వర్షం కురిపించారు. ప్రార్థన మందిరాలు, విద్యాసంస్థలు, ముఖ్యంగా పాఠశాలల సమీపంలో ఉన్న 717 మద్యం దుకాణాలను మూసివేస్తున్నట్లు సీఎం విజయ్ ప్రకటించడంపై విశాల్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఈ నిర్ణయం ఎంతో మంది విద్యార్థినులకు, సామాన్య ప్రజలకు పెద్ద ఊరటనిస్తుందని ఆయన కొనియాడారు. అలాగే విశాల్ తన పోస్ట్‌లో ఒక ఘటనపై ప్రస్తావిస్తూ.. 'ఆర్.కె. నగర్‌లో నేను కలిసిన ఒక విద్యార్థిని, ప్రతిరోజూ స్కూల్ నుంచి ఇంటికి వెళ్లేటప్పుడు మద్యం షాపుల దగ్గర ఎదురయ్యే వేధింపుల గురించి, ఆ ఒత్తిడి గురించి ఫిర్యాదు చేసింది. ఆ అమ్మాయి లాంటి ఎంతో మంది విద్యార్థినులు, సామాన్యులు నేడు మీ నిర్ణయం పట్ల ఎంతో సంతోషంగా ఉన్నారు.



## తమిళ సిఎం విజయ్ సంచలన నిర్ణయం

### బడులు, గుడులు,బస్టాండ్ల వద్ద వైన్ షాప్‌ల ఎత్తివేత

### రెండువారాల్లోగా మూసేయాలంటూ ఆదేశాలు

### విజయ్ సోషల్ మీడియాకు పెరుగుతున్న ఆదరణ

చెన్నై, అక్షరకలం ప్రతినిధి

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థలు, దేవాలయాలు, బస్‌స్టాండ్స్‌కి 500 మీటర్ల దూరంలో ఉన్న 717 వైన్ షాపులన్నింటినీ క్లోజ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. తమిళనాడు రాష్ట్ర మార్కెటింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ దుకాణాలను రెండు వారాల్లోగా మూసివేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత విజయ్ జారీ చేసిన తొలి ఉత్తర్వు ఇది. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలో టాస్మాక్ 4,765 మద్యం దుకాణాలను నిర్వహిస్తోంది. వీటిలో 276 మద్యం దుకాణాలు ప్రార్థనా స్థలాల సమీపంలో, 186 విద్యా సంస్థల సమీపంలో, 255 బస్ స్టాండ్‌ల సమీపంలో ఉన్నాయి. వీటిని వెంటనే తొలగించాలని సీఎం ఆదేశించారు. కాగా మద్యం అమ్మకాల ద్వారానే రాష్ట్రానికి భారీగా ఆదాయం సమకూరుతోంది. అయినప్పటికీ.. ప్రజా సంక్షేమం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తమిళనాడు ప్రభుత్వం వెల్లడించింది. 2025 సంవత్సరంలో మద్యం అమ్మకాల ద్వారా రాష్ట్రానికి రూ.48,000 కోట్ల ఆదాయం వచ్చినట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఇకపోతే తమిళనాట దళపతి విజయ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల్లో ఆయనను అభిమానించే వారు ఉన్నారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ ఏకంగా 108 స్థానాల్లో విజయం సాధించింది. రెండు రోజుల క్రితం విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి ముఖ్యమంత్రి హోదాలో అసెంబ్లీకి వెళ్లారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టగానే తమిళనాడు సీఎంఓ ఆఫీస్ సోషల్ మీడియా ఖాతాల డీపీలు మారాయి. ముఖ్యమంత్రి విజయ్ ఫొటోలను డీపీలుగా పెట్టారు. విజయ్ ఫొటో డీపీగా పెట్టిన గంటల్లోనే మ్యాజిక్ జరిగింది. సోషల్ మీడియా ఖాతాలకు ఫాలోవర్స్ క్యూ కట్టారు. తమిళనాడు సీఎంఓ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాకు మొదట 4 లక్షల ఫాలోవర్స్ ఉండేవారు. విజయ్ ఫొటో పెట్టిన తర్వాత 16 లక్షలకు ఫాలోవర్స్ సంఖ్య పెరిగింది. ఇక ఎక్స్ ఖాతాకు కూడా 4 లక్షల మంది ఫాలోవర్స్ ఉండేవారు. ఇప్పుడు 22 లక్షల మంది అయ్యారు. అందుకే ఆయన తీసుకునే నిర్ణయాలకు ప్రజలు జై కొడుతున్నారు.

## తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా జెసిడి ప్రభాకర్

### డిప్యూటి స్పీకర్‌గా రవిశంకర్ ఎన్నిక

చెన్నై, అక్షరకలం ప్రతినిధి

తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌గా టీవీకే ఎమ్మెల్యే జేసీడీ ప్రభాకర్ మంగళవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీవీకేకు చెందిన మరో ఎమ్మెల్యే రవిశంకర్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ ఎన్నిక కోసం ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు ప్రొటెం స్పీకర్ ఎంవీ కరప్పయ్య తెలిపారు. తొలుత ప్రభాకర్ నామినేషన్‌ను ముఖ్యమంత్రి సి.జోసెఫ్ విజయ్ ప్రతిపాదించారు. ఒకే నామినేషన్ దాఖలు కావడంతో ఏకగ్రీవంగా స్పీకర్ ఎన్నిక జరిగింది. అనంతరం ప్రొటెం స్పీకర్‌గా తన పాత్ర ముగిసినట్టు కరుప్పయ్య ప్రకటించారు. ఆ వెంటనే సభాసాంప్రదాయం ప్రకారం స్పీకర్ ప్రభాకర్‌ను ఆయన చైర్ వరకూ సభానేత కేఏ సెంగోట్టియన్, ప్రతిపక్ష నేత ఉదయనిధి స్టాలిన్ తోడ్కొని వెళ్లారు. ఆయనకు అభినందనలు తెలిపారు. స్పీకర్‌గా ప్రభాకర్ బాధ్యతలు చేపట్టిన వెంటనే డిప్యూటీ స్పీకర్ ఎన్నికను చేపట్టారు. డిప్యూటీ స్పీకర్ పదవికి తురైయూర్ టీవీకే ఎమ్మెల్యే ఎం.రవిశంకర్ ఒక్కరే నామినేషన్ వేశారని, దీంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైందని ప్రభాకర్ ప్రకటించారు. రవిశంకర్ నామినేషన్‌ను సెంగోట్టియన్ ప్రతిపాదించారు.

## నీట్ ప్రవేశ పరీక్ష రద్దు

### పేపర్ లీక్ వ్యవహారంతో ఎన్‌టిఎ నిర్ణయం

### సిబిఐ విచారణకు ఆదేశించినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

జాతీయ అర్హత పరీక్ష నీట్ యూజీ-2026ను రద్దు చేసారు. పేపర్ లీక్ ఆరోపణలు రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. నీట్ పరీక్షకు సంబంధించిన ప్రశ్నపత్రం రాజస్థాన్‌లో లీకైనట్లు వచ్చిన వార్తలు పెనుదుమారం రేపాయి. ఈ నేపథ్యంలో జాతీయ పరీక్ష సంస్థ (ఎన్‌టీఏ) కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా మే 3న జరిగిన నీట్ పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. త్వరలోనే కొత్త పరీక్ష తేదీలను వెల్లడిస్తామని తెలిపింది. విద్యార్థుల ప్రయోజనాలు, జాతీయ పరీక్షా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని కాపాడేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్‌టీఏ వెల్లడించింది. కొత్త పరీక్ష కోసం విద్యార్థులు మళ్లీ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, పరీక్ష ఫీజు చెల్లించనక్కర్లేదని తెలిపింది. పరీక్ష తేదీలను నిర్ణయించిన తర్వాత మళ్లీ అడ్మిట్ కార్డులు విడుదల చేస్తామని పేర్కొంది. ఇక, ప్రశ్నపత్రం లీకేజీ ఆరోపణలపై సీబీఐ దర్యాప్తు చేస్తున్నట్లు ఎన్‌టీఏ తెలిపింది. ఈనెల 3న జరిగిన నీట్ పరీక్షలో కెమిస్ట్రీ విభాగంలో వచ్చిన సుమారు 120కి పైగా ప్రశ్నలతో ఉన్న ఓ ప్రాక్టీసు పేపరును గుర్తించినట్లు రాజస్థాన్ అదనపు డీజీపీ విశాల్ బన్సాల్ వెల్లడించారు. ఈ మెటీరియల్ రాజస్థాన్‌లోని సికార్‌లో పరీక్షకు 42 గంటల ముందు వాట్సాప్‌లో అందుబాటులోకి వచ్చినట్లు గుర్తించారు. ఇందులోని సమాచారం.. నీట్ ప్రశ్నపత్రంలోని 600 మార్కుల ప్రశ్నలతో పోలి ఉండటం గమనార్హం. కొన్ని ప్రశ్నల్లోని జవాబుల క్రమం కూడా అచ్చం ఒకేలా ఉండడం పలు అనుమానాలకు తావిచ్చింది. ఆ ప్రాక్టీసు పేపరు కేరళలోని ఓ వైద్య కళాశాలలో చదువుతున్న ఎంబీబీఎస్ విద్యార్థికి చెందినదిగా దర్యాప్తులో వెల్లడైంది. ఆ వ్యక్తి ఈనెల 1న సికార్‌లోని తన స్నేహితుడికి ఈ మెటీరియల్ ఇచ్చాడని.. ఆ తర్వాత అది పీజీ వసతిగృహాలు, కోచింగ్ నెట్‌వర్క్‌లు, కెరీర్ కౌన్సిలర్లు, పరీక్షకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు చేరిందని అధికారులు తెలిపారు. ఆ మెటీరియల్‌లో ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీకి సంబంధించిన 300కు పైగా చేతిరాత ప్రశ్నలు ఉన్నాయని వెల్లడించారు. దీనిని విద్యార్థులకు రూ.20వేల నుంచి రూ.2 లక్షల వరకు విక్రయించారని, కొందరు అభ్యర్థుల నుంచి ముందుగానే రూ.30 వేలకు పైగా వసూలుచేశారని గుర్తించామని రాజస్థాన్ పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే పలువురు అనుమానితులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## హైకోర్టును ఆశ్రయించిన బండి భగీరథ్

### 14న విచారించనున్న వెకేషన్ బెంచ్

హైదరాబాద్,

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ హైకోర్టును ఆశ్రయించారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన పోక్సో కేసులో మధ్యంతర బెయిల్ కోరుతూ బండి భగీరథ్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టుకు వేసవి సెలవులు కావడంతో వెకేషన్ బెంచ్‌లో పిటిషన్ వేశారు. పిటిషన్‌పై ఈనెల 14న హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ జరిపే అవకాశం ఉంది.అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు బండి భగీరథ్ కేసుపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేస్తూ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసు సున్నితమైనది కావడంతో మహిళా ఐపీఎస్ అధికారిణి పర్యవేక్షణలో దర్యాప్తు కొనసాగించాలని డీజీపీ నిర్ణయించారు. ఇప్పటికే బాధితురాలి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయడం జరిగింది. సిట్ ఏర్పాటు నేపథ్యంలో మరోసారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసే అవకాశం ఉంది. మరోవైపు బండి భగీరథ్ కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి అన్ని ఆధారాలను సేకరిస్తున్నామని, నేరం రుజువైతే నిందితుడిని కచ్చితంగా అరెస్ట్ చేస్తామని కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ స్పష్టం చేశారు.

# ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం సహించం

### సజావుగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు



### ధాన్యం వెంటనే లారీల్లో తరలించాల్సిందే

### అవసరమైతే పోలీస్ సాయంతో ధాన్యం సేకరణ

### లారీలు పంపకుంటే క్రిమినల్ కేసులు పెట్టండి

### కలెక్టర్లకు సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధాన్యం లోడ్ తరలించేందుకు ఒప్పందం మేరకు సరిపడా లారీలను అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దని.. అవసరమైతే అలాంటి వారిపై క్రిమినల్ కేసులకు వెనకాడవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. మొక్కజొన్న పంట ఎక్కువగా వచ్చే జిల్లాల కలెక్టర్లు కొనుగోళ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా రైతులకు ఇబ్బందులు కలగొద్దని తెలిపారు. అవసరమైన చోట పోలీస్ సహాయం తీసుకుని కలెక్టర్లు ధాన్యం సేకరణ సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు. మంగళవారం.. జిల్లా కలెక్టర్లతో సీఎం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి సమీక్ష చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సీఎం ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోళ్ల తీరును పరిశీలించాలని.. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటి కప్పుడు గోడౌన్స్‌కు తరలించాలని అన్నారు. ధాన్యం తరలింపునకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉండేలా చూడాలని రవాణా శాఖ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు సరైన చర్యలు తీసుకోవాల్సిందే అని.. ప్రతి అధికారి జవాబుదారీ తనంతో వ్యవహరించాల్సిందే అని తేల్చిచెప్పారు. నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్లపై చర్యలకు ప్రభుత్వం వెనకాడదని హెచ్చరించారు. గోడౌన్స్ సమస్య ఉన్న ప్రాంతాల్లో అవసరాన్నిబట్టి తాత్కాలిక ఏర్పాట్లు చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతుబజార్లు, ఫంక్షన్ హాల్స్‌ను ఎంగేజ్ చేసి ధాన్యాన్ని తరలించాలన్నారు. వెసులుబాటు ఆధారంగా అక్కడినుంచి గోడౌన్స్‌కు తరలించేలా ప్రణాళికలుండాలని తెలిపారు. కొనుగోళ్లపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు పోర్ట్ పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం జరగకుండా స్థానికంగా ఉన్న హమామీలను గుర్తించి వారితో పని చేయించుకోవాలని రేవంత్ తెలిపారు. ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో లారీల కొరత ఉంటే ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని సూచించారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్లను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అకాల వర్షాల సమయంలో నష్టం జరగకుండా శాశ్వత పరిష్కారానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. వాతావరణ శాఖ సూచనల ఆధారంగా ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం ఆదేశించారు. వాతావరణ సూచనలను రైతులకు చేరవేసేందుకు ఒక ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి ఐకేపీ సెంటర్‌కు ఒక అధికారిని నియమించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రైస్ మిల్లు దగ్గర ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షించాలన్నారు. మిషన్ మోడ్‌లో పనిచేస్తేనే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని తెలిపారు. కలెక్టర్లు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తేనే సమస్యలు తలెత్తవని.. ఏ సమస్య వచ్చినా కలెక్టర్లదే బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీకి కేంద్రానిదే బాధ్యత

### పేపర్ లీకేజ్‌పై సమగ్ర విచారణ చేపట్టాలి

### ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

:దేశవ్యాప్తంగా నీట్ పరీక్ష రద్దు కావడంపై ఎంపీ చామల కిరణ్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. మే 3వ తేదీన జరిగిన నీట్ పరీక్షను రద్దు చేశారని అన్నారు. నీట్ పరీక్ష రద్దుకు నేషనల్ టెస్ట్ ఏజెన్సీ, సెంట్రల్ ఎడ్యుకేషన్ మినిస్ట్రీ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష రద్దుతో విద్యార్థులు తమ అకడమిక్ ఇయర్‌ను కోల్పోయే అవకాశం ఉందన్నారు. నీట్ పరీక్ష రద్దుపై బీజేపీ ప్రభుత్వం చర్చ చేపట్టాలన్నారు. దేశంలో అనేక విషయాలపై చర్చ చేసే బీజేపీ విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంపై సమాధానం చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు. బీజేపీకి పాలనపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తు, సామాన్యుడి అవసరం బీజేపీకి వద్దా అని నిలదీశారు. నీట్ పరీక్ష రద్దుకు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం డబ్బులు ఖర్చు పెట్టి కోచింగ్‌లు ఇప్పించి నీట్ పరీక్ష రాయించారని తెలిపారు. రాజస్థాన్‌లో నీట్ పేపర్ లీకేజీ ఘటనపై కేంద్రం పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలన్నారు. విద్యార్థుల అకడమిక్ ఇయర్ దెబ్బతినకుండా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంపీ చామల కిరణ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## తమిళనాట బ్యానర్లు ఫ్లెక్సీలు బ్యాన్

### అభిమానులకు సిఎం విజయ్ ఆదేశం

చెన్నై,

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) శ్రేణులకు ఆ పార్టీ అధిష్ఠానం కీలక ఆదేశాలు జారీ చేసింది. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పార్టీని స్థాపించామని తెలిపిన టీవీకే, ప్రజలు ఇబ్బంది పడే పనులకు దూరంగా ఉండాలని స్పష్టం చేసింది. ఈ మేరకు పార్టీ ప్రధాన కార్యదర్శి, మంత్రి ఎన్. ఆనంద్ ఒక అధికారిక ప్రకటనను విడుదల చేశారు. నాయకుల పుట్టినరోజులు లేదా కుటుంబ వేడుకల సందర్భాల్లో వీధులు, బహిరంగ ప్రదేశాలు, జనసమూహం ఉన్న చోట లేదా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా ఎలాంటి బ్యానర్లు, పోస్టర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయకూడదని పార్టీ కార్యకర్తలను ఆదేశించింది. అంతేగాకుండా.. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా ఎలాంటి వేడుకలు జరపకూడదని, ఒకవేళ పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజయ్ నిర్ణయించినట్లు పార్టీ ప్రకటించింది. ప్రజలు మనపై ఎంతో నమ్మకం ఉంచారని, ఆ నమ్మకాన్ని కాపాడుకుంటూ బాధ్యతాయుతంగా నడుచుకోవాలని కార్యకర్తలకు సూచించింది. తమిళనాడు అభివృద్ధి కోసం పయనిస్తున్న తరుణంలో, ప్రజా ప్రయోజనాలకు భంగం కలిగించే చర్యలను ఏమాత్రం సహించబోమని ఈ ప్రకటన ద్వారా టీవీకే గట్టి హెచ్చరిక జారీ చేసింది.

## ఆనాటి జైళ్లు దుర్భరంగా ఉండేవి

### బ్రిటిష్ హయాంలో నరక కూపాలుగా జైళ్లు

### తానూ ఎమర్జెన్సీలో జైలుకు వెళ్లి వచ్చా

### చంచల్‌గూడాలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభంలో గవర్నర్

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

స్వాతంత్ర్యానికి ముందు జైళ్లు ఎంత అమానవీయంగా ఉండేవో ప్రజలకు తెలియజేయాల్సి ఉందని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తెలిపారు. మంగళవారం చంచల్‌గూడ జైలులో ఏర్పాటు చేసిన మ్యూజియం, ఫీల్ ది జైల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. స్వాతంత్రానికి పూర్వం జైల్లో గడిపిన వారు ఎలా ఉండేవారనే విషయం ఈ మ్యూజియంను చూస్తే తెలుస్తుందన్నారు. తెలంగాణ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో మ్యూజియం, ఫీల్ ది జైల్ ప్రారంభించడం తనకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ మ్యూజియంలో ఉన్నది కేవలం ఇతిహాసానికి సంబంధించిన వస్తువులు కాదన్నారు. స్వాతంత్రానికి ముందు జైళ్లలో ఉన్నవారు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో ఈ మ్యూజియం ద్వారా తెలుస్తుందని చెప్పారు. శిక్షల పేరుతో సంస్కారాన్ని, శరీరాన్ని, మనస్తత్వాన్ని విరగ్గొట్టే ప్రయత్నం చేశారని బ్రిటిష్ పాలనలో సాగిన అకృత్యాలను ఆయన వివరించారు. మన కోసం మన పూర్వీకులు పడ్డ కష్టాన్ని తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నం చేయాలని ప్రజలకు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. విద్యార్థి నాయకుడిగా ఉన్న సమయంలో తాను పలుమార్లు జైలుకు వెళ్లానన్నారు. ఎమర్జె÷న్సీ సమయంలో 21 రోజులు తాను జైల్లో ఉన్నానని ఆయన గుర్తు చేసుకున్నారు. అప్పుడే జైలు ఎలా ఉంటుందో తనకు తెలిసిందని వివరించారు. గతంలో ఉత్తరప్రదేశ్‌లో కళ్యాణ్ సింగ్ ప్రభుత్వంలో జైళ్ల శాఖ మంత్రిగా తాను పని చేశానని తెలంగాణ గవర్నర్ గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జైళ్లలో తాను పలు సంస్కరణలు తీసుకొచ్చానని తెలిపారు. ఈ సంస్కరణలతో ఖైదీలు సంతోషం వ్యక్తం చేశారని చెప్పారు. ఈ రోజు మ్యూజియంలో చూసిన దృశ్యాలతో.. మళ్లీ ఆనాటి జ్ఞాపకాలు తనకు గుర్తుకు వచ్చాయన్నారు. ఖైదీలలో ప్రతి ఒక్కరూ క్రిమినల్స్ కాదని.. పరిస్థితులు వారిని ఆ సమయంలో నిందితులుగా మార్చాయని వివరించారు. ఖైదీలలో మార్పు తీసుకురావడానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జైలు అధికారులకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా సూచించారు. మరోసారి తప్పుచేసే ఆలోచన రాకుండా ఖైదీల్లో పరివర్తన తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. సాధారణ ప్రజల కోసం చంచల్‌గూడ జైలు అధికారులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. జైలు ఆవరణలో 'జైల్ మ్యూజియం', 'ఫీల్ ది జైల్' పేరుతో ప్రత్యేక బ్లాక్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల ప్రారంభించారు. ఇప్పటికే గోవా, కోల్‌కతా వంటి ప్రాంతాల్లో జైలు మ్యూజియాలు ఉన్నాయి. తాజాగా హైదరాబాద్‌లోని చంచల్‌గూడ జైలు కూడా ఈ జాబితాలో చేరింది. జైల్ మ్యూజియంలో జైలు చరిత్ర, ఉపయోగించిన పాత వస్తువులు, ఖైదీల జీవితం, శిక్షల విధానాలు వంటి అంశాలను ప్రదర్శించనున్నారు. ఇది విద్యార్థులు, పర్యాటకులు, సాధారణ ప్రజలకు జైలు వ్యవస్థ గురించి అవగాహన కల్పించడానికి ఉపయోగపడనుంది. 'ఫీల్ ది జైల్' బ్యారక్ ద్వారా సాధారణ ప్రజలు ఒకరోజు జైలు జీవితాన్ని అనుభవించేలా జైలు అధికారులు అవకాశం కల్పించారు. ఫీజు చెల్లించి రిజర్వేషన్ చేసుకున్నవారు జైలు రూల్స్ ప్రకారం ఒక రోజు బ్యారక్‌లో ఉండి, జైలు ఆహారం, రొటీన్ కార్యకలాపాలు, శిక్షల వాతావరణాన్ని అనుభవించవచ్చు. ఇది జైలు జీవితం ఎంత కష్టమో అర్థం చేసుకోవడానికి సహాయపడుతుందని అధికారులు తెలిపారు.



# ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించిన నాదెండ్ల

**గుంటూరు,**

గుంటూరు జిల్లా తెనాలి మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా విజ్ఞప్తుల స్వీకరణలో 70 అర్జీలు వచ్చాయని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పీజీ ఆర్ఎస్‌లో పాల్గొని అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. తెనాలి మున్సిపల్ పరిధిలోని తోపుడు బండ్లపై వ్యాపారం చేసుకునే వారి నుంచి ఆశీలు పేరిట జరిగే వసూళ్లను రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ రోజు నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. అర్జీలు మున్సిపల్ 42, పోలీసు 11, రెవెన్యూ 11, ఇతరాలు 6 వచ్చినట్లు మంత్రి చెప్పారు.

# పుంగోల్ తరహాలో అమరావతిలో టౌన్‌షిప్

## సింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో లోకేశ్ భేటీ

**అమరావతి**

సింగపూర్‌లోని పుంగోల్ తరహాలో అమరావతిలో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్..




దేశానికే మోడల్‌గా నిలుస్తుందని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సింగపూర్ పర్యటనలో భాగంగా అక్కడి వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ జాయింట్ ఇంప్లిమెంటేషన్ స్టీరింగ్ కమిటీ ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ జేఐఎస్‌సీ మద్దతుతో అమరావతి ఎకనామిక్ రీజియన్‌ను అత్యుత్తమంగా అభివృద్ధి చేయాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు. ఎకనామిక్ రీజియన్ అభివృద్ధిలో ఆసక్తిగల భాగస్వాములను ఆహ్వానిస్తూ ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశామన్నారు. రాజధాని అమరావతికి ఇప్పుడు జాతీయ చట్టబద్ధత ఉందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ నుంచి సింగపూర్ ద్వారా ఆగ్నేయ ఆసియా, తూర్పు ఆసియాల మధ్య వాణిజ్యాన్ని సులభతరం చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలని కోరారు. సింగపూర్ సన్‌టెక్ సిటీని అధ్యయనం చేస్తామని లోకేశ్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్, సింగపూర్ ప్రభుత్వాల మధ్య ఇప్పుడు పటిష్ఠ భాగస్వామ్యం ఏర్పడిందన్నారు. ఎంవోయూలోని అంశాల అమలుపై వర్కింగ్ గ్రూపుల ద్వారా ప్రతినెలా సంప్రదింపులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఏపీ ప్రభుత్వానికి చెందిన ఆరుగురు మంత్రులు ఇటీవల సింగపూర్‌లో వారంరోజులపాటు శిక్షణా తరగతులకు హాజరై పరిపాలనలో తమ అనుభవాలను పంచుకున్నారని గుర్తుచేశారు.

# సికింద్రాబాద్ యువకుడి హత్యకేసు

## 10మంది నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

## యువతితో ప్రేమాయణమే కారణమన్న డిసిపి

**హైదరాబాద**

సికింద్రాబాద్ చిలకలగూడ ప్రాంతంలో రెండు రోజుల క్రితం యావన్ అనే యువకుడు హత్యకు సంబంధించిన కేసులో పురోగతి సాధించారు. యావన్ తన స్నేహితులతో కలిసి చిలకలగూడలో ఓ ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ఇంట్లోకి చొరబడి కత్తులతో దాడి చేశారు. తల, గొంతు, శరీరభాగాల్లో తీవ్రమైన కత్తిపోట్లు కావడంతో యావన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తాజాగా యావన్ హత్యకు సంబంధించిన వివరాలను సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితా మూర్తి వెల్లడించారు. ఈనెల 7వ తేదీన చిలకలగూడ పీఎస్ ప్రాంతంలో జరిగిన యావన్ హత్య కేసులో 10 మంది నిందితులను అరెస్ట్ చేశామని అన్నారు. మృతుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టాం. కేసు విచారణ కోసం ఐదు బృందాలను ఏర్పాటు చేశాం. ఈ కేసులో సాయి కిరణ్ మొదటి నిందితుడు. అతడే యావన్ హత్యకు ప్లాన్ చేశాడు. అరెస్టైన వారిలో యువతి తండ్రి నరసింహ యాదవ్, బాబాయ్‌లు మల్లేష్ యాదవ్, శ్రీశైలం యాదవ్ ఉన్నారు. వీరితో పాటు అమ్మాయి బ్రదర్ పరమేష్ , అలానే ఓ మైనర్ కూడా ఉన్నాడు' అని డీసీపీ రక్షితా మూర్తి తెలిపారు. పక్కా ప్లాన్ చేసి.. యావన్‌ను హత్య చేశారు. హత్యకు నాలుగు రోజుల ముందు నుంచే యావన్‌ను చంపేందుకుప్లాన్ చేశారు. మేడిబావి ప్రాంతానికి వస్తే యావన్‌ను హత్య చేయడానికి ప్లాన్ చేసుకున్నారు. 7వ తేదీన యావన్ తన స్నేహితుడైన సుబ్బు ఇంటికి వచ్చాడు. అదే సమయంలో గ్యాంగ్ వచ్చి యావన్‌తో గొడవ పడ్డారు. ఆ సమయంలో ఒకరు కత్తితో యావన్‌ను పొడిచారు. అనంతరం మిగిలిన నిందితులు కూడా యావన్‌ను కత్తితో పొడిచారు. తీవ్రంగా గాయపడి యావన్‌ను స్నేహితులు గాంధీ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే చనిపోయినట్లు వైద్యులు చెప్పారు' అని డీసీపీ వెల్లడించారు. యావన్‌కు ఒక యువతితో స్కూల్ డేస్ నుంచి పరిచయం ఉంది. గత రెండేళ్లుగా ఇద్దరు ప్రేమలో ఉన్నారు. వారి ప్రేమ విషయం యువతి తల్లిదండ్రులకు నచ్చలేదు. దీంతో అతన్ని హెచ్చరించారు. అయినా యావన్ అలానే అమ్మాయితో ప్రేమ కొనసాగించాడు. నిందితుల నుంచి హత్యకు ఉపయోగించిన కత్తితో పాటు ద్విచక్ర వాహనం మొబైల్ ఫోన్లు సీజ్ చేశాం. నిందితులకు డ్రగ్స్ టెస్టులు నిర్వహించాం. అందులో రాహుల్, శివలకు గంజాయి పాజిటివ్ వచ్చింది' అని డీసీపీ రక్షితా మూర్తి తెలిపారు.

# ఐదేళ్ల వైసిపి కాలంలో పోలీసులను రోడ్డున పడేశారు

**విజయవాడ**

గత ఐదేళ్లు వైసీపీ హయాంలో పోలీసులను నడిరోడ్డుపై నిలబెట్టారని హోంమంత్రి వంగలపూడి అనిత మండిపడ్డారు. సోమవారం పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు మండలంలో ఏర్పాటు చేసిన నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని హోంమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు నాయుడు శాంతిభద్రతలపై దృష్టి సారించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 6000 మంది పోలీసులను భర్తీ చేశారన్నారు. రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న నేరాలు తగ్గించడంలో కృష్ణా జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని చెబుతూ.. ఎస్పీ, ఐజీని హోం మంత్రి అభినందించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న పోలీస్ సిబ్బందిని అనిత అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, స్థానిక శాసనసభ్యులు బోడె ప్రసాద్ పాల్గొన్నారు. ఇకపోతే ఉంగుటూరు మండలం ఆత్కూరులో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ... ఏపీలో గన్నవరం నియోజకవర్గానికి ఒక ప్రత్యేకత ఉందన్నారు. కోటి నలభై లక్షల రూపాయలతో ఆత్కూర్ పోలీస్ స్టేషన్‌ను నిర్మించినట్లు తెలిపారు. ఇంతకు ముందు పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలంటే పెచ్చులు ఊడి మీద పడే పరిస్థితి ఉండేదన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళుతున్నారని చెప్పారు. లక్ష సీసీటీవీ కెమెరాల ఫుటేజ్ టార్గెట్ పెట్టుకొని 70 శాతం సక్సెస్ అయ్యామన్నారు. ఏదైనా నేరం జరిగిందంటే 24 గంటల్లోనే పోలీసులు కేసును ఛేదిస్తున్నారని హోం మంత్రి అనిత తెలిపారు. ఆత్కూరు గ్రామంలో సీసీ రోడ్లను మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే దాసరి బాలవర్ధనరావు పాల్గొన్నారు. అలాగే ఆత్కూర్ పోలీస్ స్టేషన్‌ను మంత్రులు, ఎమ్మెల్యే వెంకట్రావు ప్రారంభించారు. స్టేషన్‌లో హోంమంత్రి జ్యోతి ప్రజ్వలన చేశారు.

# జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండోవిడుత పంపిణీ

## రెండోవిడతపై 21న కేబినేట్‌లో ఖరారు చేస్తాం

## స్పెషల్ డ్రైవ్ ద్వారా డబుల్ ఇళ్లు పంపిణీ

## అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్**

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత పంపిణీ ప్రారంభించనున్నట్లు తెలంగాణ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తామని చెప్పారు. మంగళవారం గృహనిర్మాణశాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల విధివిధానాలను ఈనెల 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఖరారు చేస్తామని పొంగులేటి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం స్థలాలు గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్దిదారులకు ఇచ్చేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. హైదరాబాద్‌లో స్థలాలు ఉన్నవారికి ఈ నెలాఖరులోపు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మొదటి విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొలిక్కి వచ్చిన నేపథ్యంలో సీఎం రేవంత్ సూచన మేరకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 వ తేదీన ఆదిలాబాద్ జిల్లాలో రెండో విడతను లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలపై ఈ నెల 21 వ తేదీన జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు చెందిన ఇన్ ఛార్జి మంత్రులు, జిల్లా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్లు, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హౌసింగ్, రెవెన్యూ, ఫారెస్టు అధికారులతో మంత్రి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశాల్లో శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, రంగారెడ్డి జిల్లా ఇన్ ఛార్జి మంత్రి శ్రీధర్ బాబు, హైదరాబాద్ ఇన్ ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి మహ్మద్ అజారుద్దీన్, శాసన మండలిలో చీఫ్ విప్ మహేందర్ రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం దూరదృష్టి లేకుండా హైదరాబాద్ నగరానికి



దూరంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను నిర్మించడం వల్ల జరిగిన నష్టం కళ్లముందే కనిపిస్తున్నదన్నారు. అటువంటి తప్పు పునరావృత్తం కాకుండా పేదలు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు 5 నుంచి 8 కిలోమీటర్ల పరిధిలోనే ఇందిరమ్మ ఇండ్లను నిర్మించే విధంగా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుని స్థలాలను గుర్తించి తగిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాటి ప్రభుత్వం నగరానికి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో 2 బిహెచ్ కె ఇండ్లను నిర్మించి హైదరాబాద్ నగరంలో నివసిస్తున్న వారికి కేటాయించడం వల్ల తమ జీవనోపాధికి ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశ్యంతో ఇండ్లు తీసుకున్న లబ్దిదారులు అక్కడ నివసించడానికి సంసిద్ధతం వ్యక్తం చేయడం లేదని క్షేత్ర స్థాయి పరిశీలనల్లో స్పష్టమైందన్నారు. ఈ అంశాన్ని ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని ఏ నియోజకవర్గానికి సంబంధించి ఆ నియోజకవర్గంలోనే ప్రభుత్వ స్థలాలు, మురికివాడలు, భూదాన్, గతంలో వివిధ పథకాల కింద నిర్మించిన ఇళ్లు శిథిలావస్థలో ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఈ విషయంలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యులను చేయాలని అధికారులను ఆదేశించారు. 2 బిహెచ్ కె ఇండ్లకు లబ్దిదారులను కేటాయించడానికి యుద్ధప్రాతిపదికన స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని మంత్రి పొంగులేటి అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పూర్తి అయిన వాటికి, వివిధ నిర్మాణ దశల్లో ఉన్న వాటికి ఈ నెలాఖరు కల్లా లబ్దిదారులను గుర్తించాలని, అది కూడా ఆ కాలనీలకు అయిదు నుంచి ఎనిమిది కిలోమీటర్ల లోపు ఉన్న వారినే ఎంపిక చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే నిర్మాణాలన్నీ పూర్తైన ఇండ్లలో లబ్దిదారులు ఉండేలా చూసేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ కాలనీల్లో మంచినీరు, డ్రైనేజి, విద్యుత్ వంటి కనీస సౌకర్యాల కల్పనకు వేగవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్ పరిధిలో ఇండ్ల స్థలాలు ఉండి అర్హులైన లబ్దిదారులకు ఈనెల చివరిలోగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరక్టర్లు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని, పనితీరు మెరుగుపడాలని అన్నారు. పిడిలు తమ పరిధిలో గతంలో నిర్మించిన జెఎన్ యుఆర్ఎం, రాజీవ్ గృహకల్ప, వాంబే హౌసింగ్ కాలనీలన్నిటిని సందర్శించాలని స్పష్టంగా నిర్దేశిరచారు. అంగుళం ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైనా కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి పొంగులేటి హెచ్చరించారు. మల్కాజిగిరి నియోజకవర్గంలో యుఎల్ సి భూములు కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా కొంత భాగాన్ని రిజిస్ట్రేషన్ చేశారని , స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి సమావేశంలో మంత్రి దృష్టికి తీసుకుని రాగా వెంటనే సంబంధిత సబ్ రిజిస్ట్రార్?పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. శాశ్వత భవనాలు లేని ఆర్డీవో, తహశీల్దార్, సబ్ రిజస్ట్రార్ కార్యాలయాలకు సొంత భవనాలను నిర్మించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. రెవెన్యూ, ఫారెస్టు సరిహద్దు వివాదాలకు ముగింపు పలికేలా రెండు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.




# పోక్సో కేసులో కుల ప్రసక్తి ఉండదు

## చట్టం అందరికీ ఒకేలా ఉంటుంది

## పొన్న వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్న పిసిసి చీఫ్

**హైదరాబాద్,**

తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలను టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు భగీరథ్ కేసు వ్యవహారంలో మంత్రి పొన్నం చేసిన వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి లేదా ప్రభుత్వానికి



పొన్నం వ్యాఖ్యలతో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. మంగళవారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. కులసంఘం మధ్యవర్తిత్వం, వివాహం ద్వారా ఇలాంటి తీవ్రమైన కేసులను పరిష్కరించుకోవాలని పొన్నం అన్నారని తెలిపారు. పొన్నం సూచనలను కాంగ్రెస్ ఖండిస్తోందని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు. మైనర్ల విషయంలో చట్టపరంగా ఇబ్బందులు తప్పవని చెప్పుకొచ్చారు. పోక్సో చట్టప్రకారం నిందితులకు కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. నేర పరిశోధనలో నిందితుడి కులం లేదా సామాజిక హోదాతో సంబంధం లేదని తెలిపారు. బండి సంజయ్ ఈ కేసులో కుల రాజకీయాలను తీసుకురావడం దురదృష్టకరమని అన్నారు. ఈ కేసులో ఎవరినీ వ్యక్తిగతంగా టార్గెట్ చేయాల్సిన అవసరం కాంగ్రెస్‌కి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చిచెప్పారు. 'నారీ శక్తి' అని నినాదాలు చేసే బీజేపీ, ఇప్పుడు బాలికపై జరిగిన దాడి విషయంలో మౌనంగా ఉండటం దేనికి సంకేతం..? అని మహేశ్ గౌడ్ ప్రశ్నించారు. బాలిక కుటుంబ సభ్యులను భగీరథ్ బెదిరిస్తున్నట్లు వస్తున్న వార్తలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. నిజమని తేలితే పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ కేసు విషయంలో ఎలాంటి రాజకీయ జోక్యం, కుల మతాల ప్రభావం లేకుండా పారదర్శకంగా విచారణ జరుగుతుందని స్పష్టం చేశారు. నిందితుడు ఎంతటి శక్తివంతుడైనా సరే, బాధితురాలికి తాము అండగా నిలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# ఉదయనిధి మరోమారు అనుచిత వ్యాఖ్యలు

## సనాతన ధర్మంపై నోరు పారేసుకున్న డిఎంకె నేత

## ఉదయనిధి వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేత

**చెన్నై,**

తమిళనాడు మాజీ ఉప ముఖ్యమంత్రి, డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ మరోసారి సనాతన ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. మూడేళ్ల క్రితం ఉదయనిధి సనాతన ధర్మంపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. సనాతన ధర్మాన్ని డెంగ్యూ, మలేరియాతో పోల్చుతూ దానిని నిర్మూలించాలని వ్యాఖ్యానించారు. ఆ వ్యాఖ్యలపై దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. పలువురు కోర్టులలో పిటిషన్లు కూడా వేశారు. తాజాగా, మంగళవారం మధ్యాహ్నం తమిళనాడు అసెంబ్లీలో కూడా ఉదయనిధి అదే తరహా వ్యాఖ్యలు చేశారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని అసెంబ్లీ వేదికగా ప్రసంగించారు. అసెంబ్లీ కొత్త స్పీకర్‌గా ఎన్నికైన జె.సి.డి. ప్రభాకర్‌ను అభినందిస్తూ చేసిన ప్రసంగంలో ఉదయనిధి స్టాలిన్ ఈ వ్యాఖ్య చేశారు. ఉదయనిధి వ్యాఖ్యలపై తమిళనాడు బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసన్ ఘాటుగా స్పందించారు. ఎన్నికల్లో ఓటమి ఎదురైనా ఆయన మారలేదని విమర్శించారు. డీఎంకే నిజంగా ఇదే సిద్ధాంతాన్ని నమ్మితే ఎన్నికల మేనిఫెస్టోలో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు హిందూ మతాన్ని నిర్మూలించడమే ఉదయనిధి స్టాలిన్, డీఎంకేల విధానమైతే, దానిని వారి ఎన్నికల మేనిఫెస్టోలో ఎందుకు ప్రస్తావించలేదని మండిపడ్డారు. ఎన్నికల ప్రచార సమయంలో ఉదయనిధి స్టాలిన్ సనాతన ధర్మం నిర్మూలన గురించి ఎందుకు మాట్లాడలేదు. ఎన్నికల ప్రచారం చివరి రోజున 'మేం హిందువులకు వ్యతిరేకం కాదు' అని స్టాలిన్ ఎందుకు చెప్పుకున్నారు' అని శ్రీనివాసన్ ప్రశ్నించారు.

అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# రాజకీయ పార్టీల్లో సర్ భయాలు !

**సర్ ప్రక్రియ పేరు చెబితేనే రాజకీయ పార్టీల్లో గుబులు పుడుతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో త్వరలోనే సర్ ప్రక్రియ మొదుల కానుంది. దీంతో ఓటర్ల ఏరివేత చేపడతారు. చనిపోయిన వారి, బోగస్ ఓట్లతో పాటు, డబుల్ ఓట్లు, ఇతర రాష్ట్రాల్లోనూ ఉన్న ఓట్లను తొలగిస్తారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ సాగింది. ఇప్పుడు ఎపి, తెలంగాణలో సాగనుంది. అయితే సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలని కాంగ్రెస్, బిఆర్ఎస్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు తమ పార్టీ శ్రేణులను అప్రమత్తం చేశాయి. బూత్ లెవల్లో అప్రమత్తం గా ఉండాలని హెచ్చరించాయి. దీనినిబట్టి వీరి ఆందోళన ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. నిజంగానే అవసరమే. అర్హులైన వారి ఓట్లను తొలగిస్తే ఆక్షేపించాల్సిందే. అడ్డుకోవాల్సిందే. అలాగే నకిలీ ఓట్లను తొలగిండంలో కూడా రాజకీయ పార్టీలు సహకరించాలి. సర్ పేరుతో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితాను క్షుణ్ణంగా సంస్కరించే కార్యక్రమం దేశం నలుమూలలా సంచలనంగా మారిన నేపథ్యంలో ఈ భయాందోళనలు వెన్నాడుతున్నాయి.**

ఈ కార్యక్రమం ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఆయా రాష్ట్రాల్లో చేపట్టడం జరిగింది. అయితే జాబితాను సంస్కరించడం ఇదే మొదటిసారి కాదు. 1951 నుంచి 2004 వరకు ఇలాంటి కార్యక్రమం 8 సార్లు జరిగింది. 2004 తర్వాత మళ్లీ ఇప్పుడు అంటే 21 ఏండ్ల తర్వాత ఈసీ ఈ కార్యక్రమం చేపట్టింది. అయితే ఇంతకు మునుపు లేని గందరగోళం, దుమారం ఇప్పుడే ఎందుకనేది ప్రశ్న.సర్ పేరుతో లక్షలాది మంది పేర్లను ఓటర్ల జాబితాలనుంచి తొలగిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. అందుకే రాజకీయ పార్టీల్లో ఇది భయాందోళన కలిగిస్తుంది. రాజకీయా పార్టీలు కావాలని ఓటర్లను చేర్పిస్తుంటారు. ఇందులో బోగస్ ఓట్లు కూడా ఉంటాయి. ఓటు అనేది రాజ్యాంగం ప్రతి పౌరుడికీ కల్పించిన హక్కు. అది ప్రతి ఒక్కరికి అవసరం. ప్రజాస్వామ్యంలో ఓటర్ గా నమోదు చేసుకోవడం బాధ్యత. ఓటు వేయడం కూడా అంతే బాధ్యతగానే భావించాలి. కానీ రాజకీయ పార్టీలకు తమ బోగస్ ఓట్లు తొలగి పోతాయన్న భయం పట్టుకుంది. బెంగాల్, బాహార్‌లలో చొరబాటుదారులను ఓటర్లు చేర్చారు. అలా లక్షల్లో ఓట్లు చేరిపోయాయి. అందుకే ఎన్నికల సంఘం నిర్దాక్షిణ్యంగా వాటిని తొలగించింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో నేతలు లబోదిబోమన్నారు. అర్హులు అనర్హులవటం, లేక ఇప్పుడు అనర్హులు భవిషత్తులో అర్హులవ్వటం జరగరాదు. ఓటరు మరణించినప్పుడు వాటిని తొలగగించాలి. అలాగే అనర్హులు లేదా ఇతర దేశీయులు ఉన్నప్పుడు కూడా వాటిని తొలగించాలి. అందుకే సర్ ప్రక్రియ అదే పనిచేస్తుంది. మరొక కారణం ఒక మనిషి పేరుమీద రెండు ఓట్లు ఉన్నప్పుడు. కూడా తొలగించడం సరైన చర్యనే. ఉమ్మడి ఎపిలో ఆంధ్రావాళ్లవి తెలంగాణలో కూడా ఓట్లు ఉండేవి. రెండు విడతల ఎన్నికలు జరిగినప్పుడు ఇక్కడా, అక్కడా ఓటేసిన సందర్భాలు కోకొల్లలు. ఇలాంటివి సహేతుకమైన కారణాలుగా గుర్తించి తొలగించాల్సి ఉంటుంది. వీటిమీద ఎవరికీ అభ్యంతరం వుండకూడదు. రాజకీయ పార్టీలు ఇలాంటి వారి విషయంలో సమాచారం అందచేయాలి. ఇటీవల ఎన్నికల సంఘం ఒక్క బెంగాల్ లో 90 లక్షల మందిని ఓటరు జాబితా నుంచి తొలగించింది. ఇందులో బంగ్లా నుంచి దొంగచాటుగా వచ్చిన వారే 90శాతం మంది ఉన్నారు. ఒక వ్యక్తికి ఒకటే ఆధార్ కార్డు, ఒకే పాన్‌కార్డు, ఒకే పాస్‌పోర్ట్ ఉంటుంది. వారి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వాడి, ఒక మనిషికి ఒకే ఓటు ఉండేలా చేయటం సాధ్యం అయ్యేదా అయినా ఎన్నికల సంఘం ఆధునిక సాంకేతికతను ఉపయోగించడం లేదు. ఓటరు తమ అడ్రస్‌ను మార్చుకునే వెసులబాటు ఉండాలి. ఆధార్, ఫోన్ నంబర్ లింక్ అయితే సమస్య రాదు. తాము జీవించి ఉన్నామని నిరూపించుకునే ఆన్‌లైన్ వెసులు బాటు కల్పించగలిగితే మరీ మంచిది. బ్యాంకు ఖాతా, పాన్‌కార్డులను ఆధార్‌తో అనుసంధానం చేసినట్టు, ఓటరు కార్డు కూడా ఆధార్‌తో అనుసంధానం చేయడం ద్వారా దొంగ ఓట్లను అరికట్టవచ్చు. ఎన్నికల్లో బయోమెట్రిక్ ఆధారంగా ఓటు వేసే విధానం తీసుకురాగలిగితే ఇక పంచాయితీయే ఉండదు. ఇలా చేస్తే.. ఓటరు జాబితా వెరిఫికేషన్ పేరుతో ఎన్నికల సంఘం చేపడుతున్న సర్ ప్రక్రియ అవసరం రాకపోవచ్చు. ప్రజాస్వామ్య పక్రియను పూర్తిగా పటిష్టం చేయగలుగుతాం. రాష్ట్రాలు, రాజకీయ పార్టీలు కూడా ఇలాంటి అధునాతన ఆలోచనలకు పూనుకోవాలి. అప్పుడు ప్రక్షాళనతో పిలేకుండా మరణించిన వారి పేర్లను తొలగించటం సులభం కాగలదు. రెండు ఓట్లు కలిగి ఉన్న ఓటర్లు ఒకే ఓటు కలిగి ఉండేలా పక్కాగా ఓటరు కార్డును రూపొందించాలి. ఓటుకు పక్కాగా ఆధ్యార్ తరహాలో నంబర్ కేటాయించాలి. ఓటును తొలగించటం అనే అంశం మీద సరైన ఏకాభిప్రాయం, అవగాహన రాజకీయ పార్టీల్లోనే లేదు. అందువల్ల ముందుగా




పక్కాగా ఓటు నమోదు జరగాలి. దానికి పక్కాగా కార్డు ఉండాలి. నంబరుతో కూడిన ఆధార్, పాన్ తరహా కార్డులను జారీచేయాలి. రాజకీయ పార్టీలు ఇందుకు సహకరించాలి. కానీ దొంగఓట్లకు అలవాటు పడ్డ పార్టీలు అందుకు ముందుకు రావడం లేదు. అందుకే సర్ ప్రక్రియ పేరు చెప్పగానే భయాందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. ఓట్లు తొలగిస్తున్నారని అనుమానాలు రేకెత్తిస్తున్నాయ.

# కొనుగోలు చేసిన ధాన్యం దెబ్బతినకుండా గోదాములలో నిల్వ.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 12:**

అకాల వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం దెబ్బతినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంగళవారం జిల్లాలోని చెన్నూరు మండల కేంద్రంలో గల మార్కెట్ యార్డు గోదామును జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, ఉపతహశీల్దార్ సనత్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన లారీల నుండి ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. అనంతరం చెన్నూరు మండలం ఆస్నాద్, ఒత్కులపల్లె గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కోటపల్లి మండలం దేవులవాడ, లక్ష్మీపూర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలను జిల్లా సహకార అధికారి సత్యనారాయణ, కోటపల్లి మండల తహశీల్దార్ రాఘవేంద్ర లతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు



ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలును పారదర్శకంగా చేపట్టి సమయానికి పూర్తి చేయాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. అకాల వర్షానికి తడిచిన ధాన్యాన్ని త్వరగా ఆరబెట్టి నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చినట్లయితే కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామస్థాయిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 12:**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య తెలిపారు. మంగళవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలో పారిశుధ్య నిర్వహణ ప్రక్రియను డివిజనల్ పంచాయతీ అధికారి కొమ్మెర సతీష్, మండల తహశీల్దార్ కృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్ లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య మాట్లాడుతూ, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజులు కార్యాచరణలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామస్థాయిలో పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అంతర్గత రహదారులు,



మురుగు కాలువలు, నివాస ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా చేపట్టిన ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జూన్ 2వ తేదీ వరకు పూర్తి చేసే విధంగా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టిన పనులను పరిశీలించారు. వేసవి తీవ్ర ఉష్ణోగ్రత దృష్ట్యా పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు త్రాగునీరు, నీడ, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వేదాల శ్రీనివాస్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, సర్పంచ్ మల్లమ్మ, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# తేజావత్ సక్రి మృతికి సిపిఎం నాయకుల ఘన నివాళి

**అక్షర కలం/ కారేపల్లి :**

సింగరేణి మండలం మాణిక్యారం గుడితండా గ్రామానికి చెందిన తేజావత్ సక్రి అనారోగ్యంతో మృతి చెందగా, మంగళవారం కుటుంబ సభ్యులు ఆమె దశదిన కర్మలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె. నరేంద్రలు పాల్గొని మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేజావత్ సక్రి నిరుపేద కుటుంబంగా ఉన్న భర్త కష్టసుఖాల్లో భాగస్వామ్యం వహిస్తూ గ్రామ ప్రజలతో ఆప్యాయతతో కలిగి అందరికీ ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఆమె మృతి కుటుంబానికి తీరని లోటని తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని చెప్పారు ఈ కార్యక్రమంలో నాయకులు వజ్జా రామారావు, పోతర్ల నాగేశ్వరరావు, భూక్య రమేష్, భూక్య సాయి, మృతురాలి భర్త సామ్య నాయక్, కుమారులు పుల్లయ్య, రాంబాబు, ఉపేందర్, రవి, గ్రామ సర్పంచ్ భూక్య వాచ్య పద్మ, వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు పాల్గొని మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



# శ్రీ చింతగుట్ట గరుడా ఆంజనేయ ప్రథమ వార్షికోత్సవలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**అక్షర కలం సిద్దిపేట మే 12:**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని తిమ్మాయిపల్లి, కోనాయిపల్లి, కొండపాక మండలంలోని బందారం శివారులో వెలసిన శ్రీ చింత గుట్ట గరుడా ఆంజనేయస్వామి ఆలయంలో 74 అడుగుల ఆంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో మంగళవారం రోజు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో చివరి రోజు హనుమాన్ జయంతి సందర్భంగా గణపతి పూజ , పంచ వాక్య పుణ్యా వచనం, అష్టాదశ కలశ, అభిషేకం అలంకరణ, బలిదానం పూర్ణాహుతి, పూజ కార్యక్రమాలు , భక్తులందరికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నర్మదా –రవీంద్రప్రసాద్ , నాయకులు జాప శ్రీకాంత్ రెడ్డి, అనగోని లింగం గౌడ్, ఎల్లంకి మైపాల్ రెడ్డి , దుర్గయ్య, చారకొండ ప్రభాకర్ రెడ్డి, మల్యాల నర్సింలు, ఎలా కృష్ణ, కలకుంట్ల నర్సింహులు, జంగిటి స్వామి. ఆలయ నిర్వహణ కర్త చల్లారం రమేష్ రెడ్డి, పురోహితులు శ్రీపాద శర్మ వారి బృందం ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# బండి భగీరథ పైన ఫోక్స్ కేసులు పెట్టి బాధితురాలికి న్యాయం చేయాలి. --- బిఆర్ఎస్ పట్టణ నేతలు.

**అక్షర కలం / ఇల్లందు.**

కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథుని వెంటనే అరెస్టు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ మాజీ మహిళా ప్రెసిడెంట్ నెమలి ధనలక్ష్మి, ఇల్లెందు మండల మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇల్లందు మాజీ శాసనసభ్యులుడనియోజకవర్గ ఇంఛార్జ్ శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు ఇల్లందు నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యాలయము లో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులతో కలిసి జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఇల్లందు పట్టణ మాజీ మహిళా ప్రెసిడెంట్ నెమలి ధనలక్ష్మి, ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ దాస్యం ప్రమోద్,ఇల్లందు మండల నాయకులు సూర్ణపాక సత్యనారాయణ లు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోం శాఖ తన వద్దనే ఉంచుకొని రాష్ట్రంలో అల్లర్లు దాడులతో పాటు మహిళలపై వేధింపులు క జరుగుతున్నా కూడా చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. చట్ట ప్రకారం ఫోక్సో కేస్ నమోదైన వెంటనే బాధితురాలు స్టేట్మెంట్ రికార్డు చేసి 24 గంటల్లో నేరస్తుని అరెస్టు చేయాల్సి ఉండగా, రోజులు గడుస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు బండి భగీరథును అరెస్టు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కావాలనే కాలయాపన చేయడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటి..!!?? అని మండిపడ్డారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కలిసి ఈ కేసును నీరుగార్చే విధంగా వ్యవహరిస్తున్నారని, పోలీస్ వ్యవస్థను, రాష్ట్ర హోం శాఖను తన గుప్పిట్లో పెట్టుకుని తగిన ఆధారాలు ఉన్నప్పటికీ బండి సంజయ్ కొడుకును తప్పించే విధంగానే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పన్నాగాలు పన్నుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



# భక్తి శ్రద్ధల నడుమ వీరాంజనేయ స్వామి జాతర ఘనం


**మహమ్మదాబాద్ .మే 12.అక్షర కలం :**

మహమ్మదాబాద్ మండలం గాదిర్యాల్ గ్రామం హనుమాన్ జయంతి సందర్భంగా ఆధ్యాత్మిక శోభతో కళకళలాడింది. గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన జాతర మహోత్సవం భక్తుల రద్దీతో ఘనంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామమంతా భజనలు, మంగళ వాయిద్యాలు, హారతులతో భక్తిమయ వాతావరణం నెలకొంది. ఈ జాతర కార్యక్రమంలో యువ నాయకులు, పీసీసీ సభ్యుడు డాక్టర్ టి. రితిక్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన డా. రితిక్ రెడ్డి గ్రామ ప్రజల సుఖసంతోషాలు, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. జాతర సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. భక్తులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి దేవాలయాలు ప్రజల్లో ఐక్యత, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు డాక్టర్ టి. రితిక్ రెడ్డిని శాలువా, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో ముందుండి పనిచేస్తున్నారని కొనియాడారు. జాతర ఉత్సవాలకు పరిసర గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోగా, గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక


# ఆట



# కెప్టెన్ హార్దిక్ పాండ్యా నిందించడం సరికాదు

## వెస్టిండీస్ దిగ్గజం ఇయాన్ బిషప్

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఆడిన ఎనిమిది మ్యాచుల్లో ఆరు ఓటములతో ప్లేఆఫ్ ఆశలు గల్లంతయ్యే స్థితిలో ఉన్న ఈ టీమ్ ప్రదర్శనపై ఇప్పుడు తీవ్రంగా చర్చ కొనసాగుతోంది. అయితే జట్టు వైఫల్యానికి కేవలం కెప్టెన్ హార్దిక్ పాండ్యాని మాత్రమే బాధ్యుడిని చేయడం సరికాదని వెస్టిండీస్ దిగ్గజం ఇయాన్ బిషప్ అభిప్రాయపడ్డారు. సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా వంటి స్టార్ ప్లేయర్లు కూడా బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించారు. ముంబై ఇండియన్స్ ఎదుర్కొంటున్న వరుస ఓటములపై హార్దిక్ పాండ్యా స్పందిస్తూ.. తన వ్యక్తిగత ఫామ్ మెరుగుపడాల్సిన అవసరం ఉందని నిజాయితీగా అంగీకరించాడు. అయితే ఇయాన్ బిషప్ మాట్లాడుతూ.. "జట్టు ఫెయిల్యూర్ లో ఒక్క వ్యక్తిని బాధ్యుడిని చేయడం తప్పు. కెప్టెన్ దగ్గర ఎన్ని ప్లాన్స్ ఉన్నా, ప్లేయర్లు మైదానంలో రాణించకపోతే ఫలితం ఉండదు. హార్దిక్ వ్యూహాలు మార్చుకోవచ్చు, కానీ అతనికి స్టార్ ప్లేయర్ల సపోర్ట్ చాలా అవసరం" అని అన్నారు. సన్ రైజర్స్ తో జరిగిన గత మ్యాచ్ లో 243 పరుగులు చేసి కూడా కాపాడుకోలేకపోవడం ముంబై బౌలింగ్ వైఫల్యాన్ని ఎత్తిచూపుతోంది. ముంబై టీమ్ లో ప్రధాన బలమైన సూర్యకుమార్ యాదవ్, జస్ప్రీత్ బుమ్రా ఈ సీజన్ లో ఆశించిన స్థాయిలో రాణించడం లేదు. సూర్యకుమార్ 8 మ్యాచుల్లో కేవలం 162 పరుగులు మాత్రమే చేశాడు, అతని సగటు 20కి పడిపోయింది. ఇక బుమ్రా పరిస్థితి మరీ ఘోరం. ఐపీఎల్ చరిత్రలోనే ఇది అతనికి అత్యంత కష్టతరమైన సీజన్ అని చెప్పొచ్చు. ఆడిన 8 మ్యాచుల్లో అతను కేవలం రెండు వికెట్లు మాత్రమే తీయగలిగాడు. ప్రపంచ స్థాయి బౌలర్ ఇలాంటి ప్రదర్శన ఇస్తాడని ఎవరూ ఊహించలేదు. టీ20 ప్రపంచకప్ 2026 గెలిచిన తర్వాత బుమ్రా, సూర్య వంటి కీలక ఆటగాళ్లకు తగినంత విశ్రాంతి దొరకలేదని బిషప్ విశ్లేషించారు. "వరల్డ్ కప్ గెలవడానికి వారు ఎంతో శ్రమించి ఉంటారు. మానసికంగా, శారీరకంగా వారు అలసిపోయి ఉండొచ్చు. నిజానికి బుమ్రా వంటి బౌలర్ కు ఐపీఎల్ కు ముందు తగినంత బ్రేక్ ఇచ్చి ఉంటే బాగుండేది. అప్పుడు అతను కొత్త ఉత్సాహంతో, తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుని బరిలోకి దిగేవాడు" అని బిషప్ అభిప్రాయపడ్డారు. ముంబై ఇండియన్స్ ఇప్పుడు అత్యంత క్లిష్ట పరిస్థితిలో ఉంది.





# ముంబై ఇండియన్స్ ఓపెనర్ ర్యాన్ రికెల్టన్

ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ స్టార్ ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఇటీవల లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో విజయం సాధించిన తర్వాత ఆయన ఓ ఆసక్తికర విషయాన్ని వెల్లడించాడు. తాను సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నందుకు తన సహచర ఆటగాడు, దక్షిణాఫ్రికా దిగ్గజం క్వింటన్ డికాక్ తనను డ్రెస్సింగ్ రూమ్‌లో తిట్టాడని సరదాగా చెప్పుకొచ్చాడు. అయితే ఇది కోపంతో అన్న మాటలు కాదని.. తమ మధ్య ఉన్న గాఢమైన స్నేహానికి గుర్తు అని ఆయన స్పష్టం చేశారు. ఈ సీజన్లో ముంబై ఇండియన్స్ జట్టు విదేశీ ఆటగాళ్ల ఎంపిక విషయంలో తీవ్రమైన పోటీని ఎదుర్కొంటోంది. ముఖ్యంగా ర్యాన్ రికెల్టన్, క్వింటన్ డికాక్ ఇద్దరూ ఒకే ఓపెనింగ్ స్థానం కోసం పోటీ పడుతున్నారు. సీజన్ ఆరంభంలో డికాక్ లాంటి మేటి ఆటగాడు బెంచ్‌పై ఉండటం వల్ల తాను మానసిక ఒత్తిడికి గురయ్యానని ర్యాన్ రికెల్టన్ అంగీకరించారు. ప్రపంచమంతా క్వింటన్ డికాక్ ను ఆడించాలని కోరుతున్నప్పుడు ఆ ఒత్తిడి తట్టుకుని రాణించడం సవాలుతో కూడుకున్న పని అని ఆయన పేర్కొన్నారు. అయితే క్వింటన్ డికాక్ చేతికి గాయం కావడంతో ర్యాన్ రికెల్టన్ కు తిరిగి తుది జట్టులోకి వచ్చే అవకాశం దక్కింది. లక్నో సూపర్ జెయింట్స్ జట్టుపై విజయం తర్వాత ర్యాన్ రికెల్టన్ మాట్లాడుతూ.. "నేను ఈరోజు సెంచరీ చేసే ఛాన్స్‌ను చేజేతులా వదిలేశానని నన్ను తిట్టిన మొదటి వ్యక్తి డికాక్. అతను అన్న మాటతో నేను కూడా ఏకీభవిస్తాను. మా మధ్య ఆరోగ్యకరమైన పోటీ ఉంది. మేమిద్దరం ఒకరికొకరు ఎంతో మద్దతుగా ఉంటాం" అని వెల్లడించారు. మైదానంలో పోటీ ఉన్నప్పటికీ.. బయట మాత్రం తామిద్దరం మంచి స్నేహితులమని, డి కాక్ తన ఎదుగుదలకు ఎంతో సహాయం చేస్తున్నాడని రికెల్టన్ ప్రశంసించాడు తిరిగి జట్టులోకి వచ్చిన తర్వాత ర్యాన్ రికెల్టన్ ఆడిన చివరి మూడు ఇన్నింగ్స్‌ల్లో 121.5 సగటుతో 243 పరుగులు సాధించాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు 8 మ్యాచ్‌ల్లో 380 పరుగులతో ముంబై ఇండియన్స్ తరపున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ర్యాన్ రికెల్టన్ స్ట్రైక్ రేట్ 190కి పైగా ఉండటం విశేషం. తన బ్యాటింగ్ శైలిని మెరుగుపరచుకోవడంలో డికాక్ ఎప్పటికప్పుడు సలహాలు ఇస్తున్నాడని.. నెట్స్‌లో తన బ్యాటింగ్‌ను గమనిస్తూ చిన్న చిన్న మార్పులు సూచిస్తున్నాడని ర్యాన్ రికెల్టన్ కృతజ్ఞతలు తెలిపాడు. వ్యక్తిగతంగా ర్యాన్ రికెల్టన్ రాణిస్తున్నప్పటికీ.. ముంబై ఇండియన్స్ జట్టుకు ఈ సీజన్ ఏమాత్రం కలిసిరావడం లేదు. 10 మ్యాచ్‌లు ఆడిన ముంబై కేవలం 6 పాయింట్లతో పట్టికలో 9వ స్థానంలో ఉంది. సమీకరణాలు చూస్తే ముంబై ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి దాదాపు నిష్క్రమించినట్లే.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



# వారణాసికి బయలుదేరుదాం

## హీరోయిన్ ప్రియాంక ఆసక్తిక పోస్ట్

ఎస్ఎస్ రాజమౌళి –మహేశ్ బాబు కాంబోలో రాబోతున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ వారణాసి. బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ జోనర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి సంబంధించి ఏదో ఒక ఆసక్తికర అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన కీ అప్‌డేట్‌ను ప్రియాంకా చోప్రా సోషల్ మీడియా ద్వారా షేర్ చేసుకుంది. జర్నీలో ఉన్న ప్రియాంకా చోప్రా 'వారణాసి బయలుదేరుదాం'అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టింది. తాజా పోస్ట్‌తో ప్రియాంకా చోప్రా వారణాసి తాజా షెడ్యూల్‌లో జాయిన్ అయినట్టు అర్థమవుతోంది. షూటింగ్‌కు అవసరమైన నీటి కొరత కారణంగా ఇటీవలే వారణాసి చిత్రీకరణ నిలిచిపోయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రియాంకా చోప్రా పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ, ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ మూవీలో మాధవన్, ప్రకాశ్ రాజ్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027 లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




# ఓటిటిలోకి వచ్చేస్తోన్న దురంధర్-2

## బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన భారీ స్పై యాక్షన్ థ్రిల్లర్ ధురంధర్ 2

ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. థియేటర్లలో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకున్న ఈ సినిమా డిజిటల్ విడుదల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, తాజాగా ఓటీటీ విడుదల తేదీపై స్పష్టత వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా అద్భుత వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఇప్పుడు మే 15 నుంచి ఈ సినిమా ఓటీటీలో ప్రసారం కానుందని సినీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఈ సినిమాకు సంబంధించిన మరో ఆసక్తికర అంశం ఏమిటంటే.. 'ధురంధర్ 2' ఒకేసారి రెండు ప్రముఖ ఓటీటీ వేదికల్లో విడుదల కానుంది. భారతదేశంలో ఈ చిత్రం జియో హాట్‌స్టార్‌లో అందుబాటులోకి రానుండగా, విదేశీ ప్రేక్షకుల కోసం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ చేయనున్నారు. అంతేకాకుండా ఈ సినిమాను కేవలం హిందీలోనే కాకుండా తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో కూడా విడుదల చేయనున్నారు. దీంతో దక్షిణాది ప్రేక్షకులు కూడా తమ భాషలో ఈ భారీ యాక్షన్ థ్రిల్లర్‌ను ఆస్వాదించే అవకాశం పొందుతున్నారు. మరో ప్రత్యేకత ఏమిటంటే.. థియేటర్లలో ప్రదర్శించిన సాధారణ వెర్షన్‌కు భిన్నంగా, ఓటీటీలో 'రా అండ్ అన్‌కట్' వెర్షన్‌ను విడుదల చేయనున్నట్లు సమాచారం. అంటే థియేటర్లలో చూపించని కొన్ని ప్రత్యేక సన్నివేశాలు కూడా ఓటీటీ వెర్షన్‌లో ఉండనున్నాయి. దీంతో అభిమానుల్లో మరింత ఆసక్తి పెరిగింది. 2025 చివర్లో విడుదలైన 'ధురంధర్' చిత్రానికి కొనసాగింపుగా వచ్చిన ఈ సీక్వెల్ మార్చి 19, 2026న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. విడుదలైన మొదటి రోజు నుంచే అద్భుత స్పందన అందుకున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు నమోదు చేసింది. ప్రపంచవ్యాప్తంగా రూ.1800 కోట్లకు పైగా వసూళ్లు సాధించి భారతీయ సినీ చరిత్రలో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాల్లో రెండో స్థానానికి చేరుకుంది. ఈ జాబితాలో మొదటి స్థానంలో 'దంగల్' కొనసాగుతుండగా, 'బాహుబలి 2'ను వెనక్కి నెట్టి 'ధురంధర్ 2' రెండో స్థానాన్ని దక్కించుకోవడం విశేషంగా మారింది. ఈ చిత్రాన్ని దర్శకుడు ఆదిత్య ధర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించారు. సినిమాలో సారా అర్జున్, అర్జున్ రాంపాల్, సంజయ్ దత్, మాధవన్ కీలక పాత్రల్లో నటించారు. భారీ యాక్షన్ సన్నివేశాలు, స్పై నేపథ్యం, ఉత్కంఠభరిత కథనం, అద్భుత విజువల్స్‌తో తెరకెక్కిన 'ధురంధర్ 2' ఓటీటీలో కూడా అదే స్థాయి స్పందన అందుకుంటుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు.





# ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైనదే

## నటి త్రిష ఆసక్తికర పోస్ట్

ఫిల్మ్ స్టార్ త్రిష తన సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. ప్రేమ ఎప్పటికీ శక్తివంతమైందే అని ఆమె తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. త్రిష తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫోటోలు పెట్టారు. నీలిరంగు చీరలో త్రిష ఆకట్టుకున్నది. తమిళనాడు సీఎంగా ఆదివారం విజయ్ ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఆ ఈవెంట్‌కు ఈసారీలోనే ఆమె హాజరయ్యారు. ఆ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన త్రిష సోమవారం తన సోషల్ మీడియా పోస్టుతో తన భావోద్వేగాన్ని మరింత స్పష్టంగా వ్యక్తం చేశారు. చెన్నై నెహ్రూ స్టేడియంలో సందడి చేసిన నటి త్రిష.. తన పోస్టులో ప్రేమ గొప్పతనాన్ని వ్యక్తం చేశారు. రకరకాల స్టిల్స్‌తో దిగిన ఫోటోలను పోస్టు చేసిన త్రిష.. ప్రేమ ఎప్పటికీ గట్టిగానే వ్యక్తం అవుతుందన్న అభిప్రాయాన్ని ఆ పోస్టులో రాశారు. ద లవ్ ఈజ్ ఆల్వేస్ లౌడర్ అన్న క్యాప్షన్ ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. ఆ పోస్టులో తన స్టయిలిస్ట్ బృందానికి ఆమె థ్యాంక్స్ కూడా చెప్పింది.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# వేసవిలో విద్యార్థులు క్రీడలపై మక్కువ చూపాలి

**ఉచిత క్రికెట్ శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ**




**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

భువనగిరి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి డిగ్రీ కళాశాల ఆవరణలో, హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీ ఏ), నల్గొండ జిల్లా క్రికెట్ అసోసియేషన్(ఎన్ సీఎం) ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాన్ని మంగళవారం భువనగిరి లో జిల్లా ఎస్పీ అక్షాంశ్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ తంగేళ్ళపల్లి శ్రీవాణి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అమీనుద్దీన్, జిల్లా ఇంచార్జి అబోతుల కేతన్, సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకొని శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి అమీనుద్దీన్, జిల్లా ఇంఛార్జి అబోతుల కేతన్ మాట్లాడుతూ క్రీడా నిపుణులైన కోచ్ ల ఆధ్వర్యంలో అండర్-14, 16, 19 బాలబాలికలకు ఉదయం 7 నుండి 9 గంటల వరకు వివిధ విభాగాల్లో శిక్షణ అందించనున్నట్లు వారు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పోన్ నెంబర్ 8341313449 ను సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సతీష్ ,ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# చిట్యాల లో అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్ట్

**--10 లక్షల విలువైన వస్తువులు స్వాధీనం**

**---ఇద్దరు నిందితుల అరెస్టు, రిమాండ్ కు తరలింపు**



**అక్షరకలం : చిట్యాల**

నల్గొండ ? జిల్లాతో పాటు పలు జిల్లాలలో వరుస దొంగతనాలతో కలకలం రేపుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను చిట్యాల పోలీసులు ఎట్టకేలకు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్దనుండి సుమారు 10 లక్షల రూపాయల విలువైన దొంగిలించబడిన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి వెల్లడించారు. డి.ఎస్.పి కేసు వివరాలను తెలియజేస్తూ తరచూ దొంగ దానాలకు పాల్పడుతున్న నిందితుల్లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కండ్లకోయ గ్రామానికి చెందిన ?నీలపు నీలయ్య (26) , సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు ప్రాంతానికి చెందిన ?బత్తిని నరేష్ అలియాస్ లడ్డీ నరేష్ చిట్యాల పోలీసులకు పట్టుబడ్డారు నిందితులు ?గతంలో వాహన చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్నారని తెలిపారు. వీరు చర్లపల్లి జైలుకు వెళ్లిన నీలయ్య, నరేష్‌లకు అక్కడ పరిచయం ఏర్పడింది. విడుదలైన తర్వాత వీరిద్దరూ కలిసి పటాన్ చెరువులో ఒక గదిని అద్దెకు తీసుకుని ముఠాగా ఏర్పడి దొంగతనాలకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్, మేడ్చల్, దుండిగల్, అమీన్‌పూర్, సంగారెడ్డి మరియు చిట్యాల ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాల హ్యాండిల్ లాకులు విరగ్గొట్టి చోరీ పాల్పడుతున్నారని తెలిపారు.. వాహనాలే కాకుండా తాళం వేసిన ఇళ్లు, దేవాలయాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడేవారని పోలీసులు తెలిపారు. నిందితుల నుండి ?06 మోటార్ సైకిళ్లు,

**ఆలయంలో దొంగిలించిన దుర్గాదేవి, సింహం పంచలోహ విగ్రహాలు,**

సుమారు 5 గ్రాముల బంగారు వస్తువులు , స్మార్ట్ టీవీ, ల , లెనోవా ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే ?దొంగతనాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ కే శివరాం రెడ్డి హెచ్చరించారు. ప్రజలు తమ వాహనాలను సురక్షిత ప్రాంతాల్లో పార్క్ చేయాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కేసును ఛేదించిన సీఐ నాగరాజు, చిట్యాల ఎస్ఐ రవికుమార్ మరియు పోలీసు సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

# చంద్రశేఖర్ కు ఎంపీ రవిచంద్ర నివాళి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**

గాయత్రి గ్రానైట్ కంపెనీ మాజీ మేనేజర్ చంద్ర శేఖర్ సింగ్ (జూ) కు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మంగళవారం నివాళులు అర్పించారు. గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన జూ మృత దేహాన్ని ఖమ్మం నగర శివారు వెలుగుమట్ల బ్లూ సీ విల్లాలోని ఆయన నివాసం లో ఉంచారు. ఎంపీ రవిచంద్ర, సతీమణి విజయలక్ష్మి, సోదరుడు వద్దిరాజు కిషన్ తదితరులు జూ భౌతిక కాయాన్ని సందర్శించి, పూలమాలతో నివాళులు అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ధైర్యం చెప్పి, సానుభూతి ప్రకటించారు. ఎంపీ రవిచంద్ర తో పాటు ప్రముఖులు అర్జెసి కృష్ణ, శాఖమూరి రమేష్, పారా నాగేశ్వరరావు, పారుపల్లి ఉషాకిరణ్, ఇనుగుర్తి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ సింగ్, ఎంపీ రవిచంద్ర తనయులు వద్దిరాజు శ్రీనివాస్, సాయి నిఖిల్, నాగరాజు, కంపెనీ సిబ్బంది తదితరులు చంద్రశేఖర్ కు శ్రద్ధాంజలి ఘటించారు.



# ప్రభుత్వ ధాన్యానికే "మొదటి" మొగ్గు

## ప్రైవేటు ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సీరియస్

## మిల్లర్లు దారి తప్పితే కఠిన చర్యలు

## మిర్యాలగూడలో రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ

## 12 గంటల్లోపు లారీలు అన్లోడ్ కావాలి

## ప్రైవేటు ధాన్యం కొనుగోళ్లపై కలెక్టర్ సీరియస్

## ఇప్పటివరకు 4 లక్షల 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వెల్లడి

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**

జిల్లాలోని రైస్ మిల్లర్లు ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని దింపుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. అలా కాదని ప్రైవేటు ధాన్యం దింపుకునేందుకు ప్రాధాన్యత ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రబీ ధాన్యం సేకరణలో భాగంగా మిల్లుల వద్ద లారీల అన్లోడింగ్ జాప్యం జరుగుతున్నదని వార్తలు వచ్చిన నేపథ్యంలో మంగళవారం ఆయన జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ తో కలిసి మిర్యాలగూడ లోని వాగ్దేవి రైస్ మిల్, మహేశ్వరి పారా బాయిల్డ్ రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వాగ్దేవి రైస్ మిల్లును ఆయన తనిఖీ చేసి మిల్లుకు వచ్చిన ప్రభుత్వ, ప్రైవేటు ధాన్యాన్ని పరిశీలించారు. మిల్లు యజమానితో మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన దాన్యం పూర్తిగా కొనుగోలు చేసిన తర్వాత ప్రైవేట్ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాన్యం లోడు లారీల డ్రైవర్లతో ఆయన మాట్లాడారు. మిల్లుకొచ్చిన లారీలు 12 గంటల్లో అన్లోడ్ చేసుకుని తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపించాలని ఆదేశించారు. అవసరమైతే హమాలీలను ఎక్కువ మందిని ఏర్పాటు చేసుకొని అన్లోడ్ ను పెంచాలన్నారు. రానున్న 10 రోజులు జిల్లాలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, ప్రత్యేకించి ప్రభుత్వ కేంద్రాల ధాన్యం కొనుగోలును వేగవంతం చేసేందుకు ఇతర ప్రాంతాల నుండి ధాన్యం రాకుండా డిండి, అవంతిపురం తదితర





ప్రాంతాలలో చెక్ ఫోస్టులు ఏర్పాటు చేయాలని, వ్యవసాయ ,రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులతో బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మిల్లుల వద్ద ఒక పోలీస్ కానిస్టేబుల్ తో పాటు, జిపిఓ, ఇతర అధికారులు నిరంతరం ధాన్యం ఆన్లోడ్ పర్యవేక్షించాలని, అందరు రైస్ మిల్లర్లు ఇదే విధానాన్ని పాటించాలని చెప్పారు. అనంతరం మహేశ్వరి పారాబాయిల్డ్ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. కాగా ఈ రైస్ మిల్లులో రైస్ మిల్ గుమాస్తా మాడుగుల పల్లి మండలానికి చెందిన ఒక రైతు నుండి డబ్బులు తీసుకున్నాడని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆయన అన్ని రికార్డులను పరిశీలించి వచ్చిన ఆరోపణలపై విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని మాడుగులపల్లి తహసిల్దార్ ను ఆదేశించారు. --- మీడియాతో...అంతకుముందు కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లాలో రబీ ధాన్యం సేకరణలోభాగంగా ఇప్పటివరకు 4 లక్షల 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇంకా రెండు లక్షల అరవై వేల మెట్రిక్ టన్నులు దాన్యం కొనాల్సి ఉందని చెప్పారు. మిల్లర్లు త్వర త్వరగా ధాన్యాన్ని అన్లోడ్ చేసుకునేందుకుగాను ఎస్పీ తో పాటు, రైస్ మిల్లులను సందర్శిస్తున్నట్లు చెప్పారు.అన్ని రైస్ మిల్లులకు ప్రైవేటు, ప్రభుత్వ దాన్యం వస్తున్నప్పటికీ మిల్లర్లు ప్రైవేట్ ధాన్యానికి ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రభుత్వ కేంద్రాల ద్వారా వచ్చిన ధాన్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ధాన్యం పూర్తిగా కొనుగోలు జరిగిన తర్వాత ప్రైవేట్ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైస్ మిల్లులు ఎంత వీలైతే అంత ధాన్యాన్ని అన్లోడ్ చేసుకోవాలని చెప్పారు.ప్రతి మిల్ పాయింట్ వద్ద ఒక అధికారిని, పోలీసును ఏర్పాటు చేస్తున్నామని, వచ్చిన వాహనాలు 12 గంటల్లోపు ధాన్యాన్ని అన్లోడ్ చేసి తిరిగి పిపిసి కేంద్రాలకు వెళ్లిపోయేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని, రానున్న పది రోజులు జిల్లాలో ప్రైవేటు వ్యక్తుల నుండి వచ్చిన ధాన్యాన్ని హోల్డ్ లో పెట్టాల్సిందిగా ఆయన అధికారులు, మిల్లర్లను ఆదేశించారు. జిల్లాలో ఇప్పటివరకు 62 శాతం దాన్యాన్ని కొనుగోలు చేశామని, ఇంకా 32 శాతం కొనుగోలు చేయాల్సి ఉందని, ధాన్యం కొనుగోలులో రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. మిల్లర్లకు సంబంధించి బాయిల్డ్ కోట ఇవ్వడం, మిల్లర్ చార్జీలు ఇవ్వడం వంటివి పూర్తి చేయడం జరిగిందని, అందువల్ల మిల్లర్లు సైతం పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి ,రైతులకు సహకరించాలని కోరారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోలును ఎప్పటికప్పుడు పర్యవేక్షించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ మాట్లాడుతూ మిల్లర్లు మిల్ పాయింట్ కి వచ్చిన వాహనాలను 12 గంటల్లో అన్లోడ్ చేసుకోవాలని, అన్లోడ్ చేసుకోవడంలో ఇబ్బందులు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పోలీస్ తరఫున మిల్లులో ఒక కానిస్టేబుల్ ను ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ ధాన్యాన్ని దింపుకునేందుకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, డిఎస్ఓ వెంకటేశం, తహసిల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# నల్గొండలో 'మామిడి' పై ఫుడ్ సేఫ్టీ పంజా

## కార్బైడ్ వాడితే కఠిన చర్యలు

## జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి శివశంకర్ రెడ్డి

**అక్షరకలం నల్గొండ**



వేసవి వచ్చిందంటే చాలు నగర వీధులన్నీ మామిడి పండ్ల సువాసనలతో నిండిపోతాయి. అయితే, ఈ తీపి వెనుక ప్రాణాంతక రసాయనాల ముప్పు పొంచి ఉందన్న హెచ్చరికల నేపథ్యంలో నల్గొండ జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు రంగంలోకి దిగారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ఎన్. శివశంకర్ రెడ్డి నేతృత్వంలో గత రెండు రోజులుగా నల్గొండ పట్టణంలోని పలు విక్రయ కేంద్రాల్లో మెరుపు తనిఖీలు నిర్వహించారు.
ప్రధాన కేంద్రాల్లో సోదాలు చేసారు.
అధికారులు పట్టణంలోని ప్రముఖ ఫ్రూట్ మార్కెట్లతో పాటు రోడ్డు పక్కన విక్రయించే చిన్న వ్యాపారులను కూడా వదలకుండా తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా
?న్యూ ఎన్‌జీఎఫ్ ఫ్రూట్ కంపెనీ, మదీనా ఫ్రూట్ మర్చంట్స్, అమీర్ ఫ్రూట్స్, హీరా ఫ్రూట్స్ లను తనిఖీ చేశారు.

**---కార్బైడ్ లేదు.. ఇథిలీన్‌కే మొగ్గు..**

చాలా కాలంగా మామిడి పండ్లను త్వరగా మగ్గపెట్టేందుకు వినియోగించే కాల్షియం కార్బైడ్ ప్రజారోగ్యానికి అత్యంత ప్రమాదకరం. అయితే, తాజా తనిఖీల్లో నల్గొండ వ్యాపారులు నిబంధనల ప్రకారం ఇథిలీన్ గ్యాస్ సాచెట్లను వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రతి 10 కిలోల పండ్లకు ప్లాస్టిక్ ట్రేలలో ఇథిలీన్ సాచెట్లు ఉంచి శాస్త్రీయ పద్ధతిలో మగ్గిస్తున్నారు. ఇది ఫుడ్ సేఫ్టీ నిబంధనల ప్రకారం అనుమతించబడిన విధానమే.

**--తనిఖీల్లో వెల్లడైన అంశాలు...**

లైసెన్సుల తనిఖీ...తనిఖీ చేసిన దాదాపు అన్ని సంస్థలు చెల్లుబాటు అయ్యే ఫుడ్ సేఫ్టీ లైసెన్సులను కలిగి ఉన్నాయి. నమూనాల సేకరణ... అనుమానం కలిగిన రెండు రకాల మామిడి పండ్ల నమూనాలను సేకరించి విశ్లేషణ కోసం ల్యాబ్‌కు పంపారు. కార్బైడ్ రహితం.. ఎక్కడా కూడా నిషేధిత కాల్షియం కార్బైడ్ వాడకం ఆనవాళ్లు కనిపించకపోవడం ఊరట కలిగించే అంశం. అయితే మామిడి పండ్లు కొనేటప్పుడు ప్రజలు ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ?సహజ వాసన.. పండు సహజమైన సువాసన కలిగి ఉండాలి. రంగుపై నిఘా.. అతిగా, అసహజంగా ప్రకాశవంతమైన రంగులో ఉండే పండ్ల పట్ల జాగ్రత్త వహించాలి. ఫిర్యాదు చేయండి.. ఎక్కడైనా కార్బైడ్ వాడుతున్నట్లు తెలిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలి. ?నిబంధనలు అతిక్రమించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ అధికారి శివశంకర్ రెడ్డి ఈ సందర్భంగా హెచ్చరించారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# ముున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

## నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

## డ్యూటీలో చనిపోయిన కార్మికులకు 20 లక్షలు చెల్లించాలి

## సిఐటీయు జిల్లా అధ్యక్షులు కోటగిరి

అక్షరకలం కోదాద



కోదాద మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు పెండింగ్ వేతనాలను విడుదల చేయాలని సిఐటీయు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకట నారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కోదాద పట్టణంలో మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు , బట్టల కుట్టు కూలి కొబ్బరినూనె ఇవ్వాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ రమాదేవి గారికి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడ పట్టణంతోపాటు జిల్లాలో అనేక మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు కొన్ని నెలల పాటు పెండింగ్ వేతనాలను విడుదల చేయకుండా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇచ్చే తక్కువ వేతనంతో కుటుంబం గడిచే పరిస్థితి లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని కాబట్టి క్యాటగిరి వారిగా జీతాలు చెల్లించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు యునిర్వహిస్తున్నామని వారన్నారు. చనిపోయిన మున్సిపల్ కార్మికులకు 20 లక్షల ఎక్సిలేసియా ఇచ్చి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, వారన్నారు దేశంలో బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని ప్రతినెల 5వ తేదీన జీతాలు చెల్లించాలని వారు ఉన్నారు ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు, యూనియన్ అధ్యక్షులు కొమ్ము నాగేశ్వరరావు కుదుముల గోపి ఎం నాగమణి దేవిక, సునీత, శ్రీను, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# సర్వం సిద్ధం

## నేటి నుండి ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు

## ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రు నాయక్



ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

నేటి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి దస్రు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 19వ తేదీ వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 29 కేంద్రాలలో పరీక్షలు నిర్వహించనున్నారు.ఉదయం 9:00 12:00 మొదటి సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయి. మొత్తం 6,046 మంది. మధ్యాహ్నం 2:30 - 5:30 రెండవ సంవత్సరం విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయి. (మొత్తం 4,032 మంది పరీక్ష రాయనున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు, ఎండ తీవ్రత దృష్ట్యా ఏఎన్ఎం, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందుబాటులో ఉంచారు. విద్యార్థులు సమయానికి కేంద్రాలకు చేరుకునేలా అదనపు బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని విద్యుత్ శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందని, సమీపంలోని జిరాక్స్ సెంటర్లను పరీక్షా సమయంలో మూసివేయాలని ఆదేశించారు. పరీక్షలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. డిఇసి సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం నిఘా ఉంచుతాయని డిఐఈఓ స్పష్టం చేశారు.

# విబిజి రాంజీని రద్దు చేయాలి

## ఉపాధి హామీని కాపాడుకుందాం.!



అక్షరకలం నల్గొండ

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విబిజి రాంజీ విధానాన్ని రద్దు చేసి, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారీ ఐలయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నల్గొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. మే 15న దేశవ్యాప్త గ్రామీణ సమ్మె కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మే 15న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక డిమాండ్లను ప్రస్తావించారు. ఏడాదికి 200 రోజుల పని కల్పించాలని, రోజువారీ కూలీని రూ. 800లకు పెంచాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో నీడ కోసం టెంట్లు, తాగునీరు, మెడికల్ కిట్లు వంటి కనీస వసతులు కల్పించాలి. కేంద్రం 90 శాతం నిధులు భరించాలి. 60:40 నిష్పత్తి జీవోను వెంటనే రద్దు చేయాలి. పని చోట ప్రమాదాలు జరిగితే ఉచిత వైద్యం అందించాలి. మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 20 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. ఈ-కేవైసీ విధానాన్ని, రెండు పూటల ఫోటో క్యాప్చర్ పద్ధతిని రద్దు చేయాలి. పనిముట్లు (పారా, తట్ట, గడ్డపార) ప్రభుత్వమే సరఫరా చేయాలి. ఉపాధి హామీ సిబ్బందిని వెంటనే పర్మినెంట్ చేయాలి. కొత్త చట్టాల పేరుతో ఉపాధి హామీని నిర్వీర్యం చేసే కుట్రలను అడ్డుకోవాలని, పట్టణ పేదలకు కూడా ఉపాధి కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు, ఆనంద్, సుకన్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ డిప్యూటీ సీఈఓ గా శ్రీనివాస్, ఎంపిడీఓ గా దినకర్ బాధ్యతల స్వీకరణ

యాదాద్రి భువనగిరి అక్షర కలం

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా పనిచేస్తున్న చిలుకూరి శ్రీనివాస్ పదోన్నతిపై యాదాద్రి భువనగిరి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అలాగే భువనగిరి మండల పరిషత్ అధికారి గా పనిచేస్తున్న యం దినకర్, భువనగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా ఇంచార్జ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు, నాయకులు, సామాజిక కార్యకర్తలు శ్రీనివాస్ , దినకర్ లను సన్మానించి అభినందించారు.





# విద్యా "కేంద్రీకరణే" శాపం

## నీట్‌ను రద్దు చేసి, రాష్ట్రాలకే పరీక్షా హక్కులు కల్పించాలి

## ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్ డిమాండ్

## నల్లగొండలో కేంద్ర మంత్రి, ఎన్టిఏ దిష్టిబొమ్మల దహనం

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం




కేంద్ర ప్రభుత్వం విద్యను కేంద్రీకరించడం వల్లనే వరుసగా పరీక్షా పత్రాలు లీక్ అవుతున్నాయని, తక్షణమే ఎన్టిఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ) ను రద్దు చేసి, రాష్ట్రాలకు ప్రవేశ పరీక్షలు నిర్వహించుకునే హక్కు కల్పించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది.మంగళవారం నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రామగిరి పానగల్ రోడ్డుపై కేంద్ర విద్యాశాఖ మంత్రి, ఎన్టిఏ సంస్థల దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ మే 3న జరిగిన నీట్ పరీక్ష ఎన్ టి ఏ తప్పిదం వల్ల లీక్ అయ్యిందని, దీనివల్ల దేశవ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాల హక్కులను కేంద్రం లాక్కోవడం వల్ల పరీక్షల నిర్వహణలో పారదర్శకత లోపించిందని, అందుకే వరుసగా పేపర్ లీకులు జరుగుతున్నాయని విమర్శించారు. 2024లో నీట్, నెట్ పరీక్షలు లీకైనప్పుడే ఎన్టిఏ వైఫల్యం బయటపడిందని, అయినా ప్రభుత్వం సరిదిద్దుకోకుండా నిర్లక్ష్యం వహించడం వల్ల మళ్ళీ అదే పరిస్థితి పునరావృతమైందని మండిపడ్డారు. ఏదో ఒక రాష్ట్రంలో లీక్ అయితే దేశవ్యాప్తంగా విద్యార్థులు నష్టపోవాల్సి వస్తోందని, అందుకే విద్యా వికేంద్రీకరణ జరగాలని, పరీక్షల నిర్వహణ బాధ్యతను రాష్ట్రాలకే అప్పగించాలని డిమాండ్ చేశారు.నీట్ లీకేజీపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. బాధితులకు న్యాయం చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మమత, సంధ్య, మానస, కల్పన, రాధిక, కళ్యాణి, స్పందన, శిరీష, కావ్య పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై ఉక్కుపాదం.. నిర్వాహకులకు మున్సిపల్ చైర్మన్ హెచ్చరిక

అక్షరకలం, చండూరు



చండూరు మున్సిపాలిటీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని, లేనిపక్షంలో కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు స్పష్టం చేశారు. మంగళవారం ఆయన మున్సిపల్ ప్రతినిధులతో కలిసి మాట్లాడుతూ.. పట్టణంలోని పలు వీధుల్లో తెల్లవారుజామున 5 గంటల నుండే మద్యం విక్రయాలు సాగడం వల్ల సామాన్యులు మద్యానికి బానిసలై కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బెల్ట్ షాపుల కారణంగా రోడ్డు ప్రమాదాలు, ఘర్షణలు పెరిగి శాంతిభద్రతలకు విఘాతం కలుగుతోందని, ఎక్సైజ్ మరియు పోలీస్ అధికారులు వెంటనే స్పందించి నిఘా పెంచాలని, నిర్వాహకులపై కేసులు నమోదు చేసి బైండోవర్లు చేయాలని డిమాండ్ చేశారు. మద్యం రహిత సమాజం కోసం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేస్తున్న పోరాటాన్ని గుర్తు చేస్తూ, పట్టణంలో బెల్ట్ షాపుల నివారణకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, కౌన్సిలర్లు కోడి సుష్మా, తేలుకుంట్ల రాజకుమారి, కలిమికొండ పారిజాత, జెల్ల ధనమ్మ, బుషిపాక వాసు, కటకం రమేష్, కొండ్రెడ్డి మధు, సామ సుజాత, కోఆప్షన్ సభ్యులు చంద్రకళ, ఖలీల్, సలీమా షరీఫ్, మొగదాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# చండూరు డిగ్రీ కళాశాలలో యోగా శిక్షణ

## ఏకాగ్రతకు యోగా ఎంతో అవసరం: ప్రిన్సిపల్ డాక్టర్ ఘన్‌శ్యామ్

చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న 'విద్య వారోత్సవాల'లో భాగంగా మంగళవారం విద్యార్థులకు ప్రత్యేక యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఘన్ శ్యామ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు కలిసి ఉత్సాహంగా వివిధ ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా ఒక అద్భుతమైన సాధనమని, క్రమం తప్పకుండా యోగా మరియు ధ్యానం చేయడం వల్ల జ్ఞాపకశక్తి పెరగడమే కాకుండా చదువుపై ఏకాగ్రత కుదురుతుందని వివరించారు. శారీరక దృఢత్వానికి, మానసిక ప్రశాంతతకు యోగా వారధిలా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ఇద్దరికి జైలు శిక్ష

## - 11 ఏళ్ల శిక్ష అనుభవించనున్న ప్రధాన నిందితుడు

## - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడి

అక్షరకలం దేవరకొండ:

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ఇద్దరు నిందితులకు నల్లగొండ ప్రత్యేక సెషన్స్ కోర్టు జైలు శిక్ష మరియు జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. చందంపేట మండలం గన్నెర్లపల్లికి చెందిన నక్క పర్వతాలు (ఏ1) ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడు. పెళ్లి విషయమై నిలదీయగా.. అతడు మరియు అతని అత్త నీలం సత్తమ్మ (ఏ2) కలిసి బాధితురాలిని కులం పేరుతో దూషించారు.దీనిపై 2013లో డిండి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. సుదీర్ఘ విచారణ అనంతరం నిందితులపై నేరం రుజువు కావడంతో కోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన నిందితుడు నక్క పర్వతాలకు వివిధ సెక్షన్ల కింద మొత్తం 11 ఏళ్ల జైలు శిక్ష, రూ. 5,000 జరిమానా విధించగా, రెండో నిందితురాలు నీలం సత్తమ్మకు 5 ఏళ్ల జైలు శిక్ష, రూ. 3,000 జరిమానా విధించింది. అన్ని శిక్షలు ఏకకాలంలో అమలులో ఉంటాయని కోర్టు స్పష్టం చేసింది. కేసులో పటిష్టమైన సాక్ష్యాధారాలు సమర్పించి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

# సర్వే భారంతో ఎన్యూమరేటర్ల అవస్థలు

అక్షరకలం దేవరకొండ:

క్షేత్రస్థాయిలో ఇళ్ల సర్వే నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఒక్కొక్కరికి ఏకంగా 200 ఇళ్ల సర్వే బాధ్యత అప్పగించడంతో పనిభారం పెరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 70 ఇళ్లను కేటాయించగా, పట్టణాల్లో ఈ సంఖ్య రెట్టింపు కన్నా ఎక్కువగా ఉండటంపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఎండల కారణంగా మహిళా ఎన్యూమరేటర్లు ఇళ్ల మధ్య తిరగలేక ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు ఇళ్లకు నంబర్లు వేయడానికి ఇచ్చిన మార్కర్లు సరిగా పడటం లేదని, దీనివల్ల సర్వే ఆలస్యమవుతోందని వాపోతున్నారు. రెండేసి వార్డులు, వందలాది ఇళ్లను సర్వే చేయడం సాధ్యం కాదని, ఒక్కో ఎన్యూమరేటర్ కు 100 ఇళ్ల లోపు కేటాయించాలని లేదా అదనంగా సిబ్బందిని నియమించి పనిభారాన్ని తగ్గించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ–సూర్యాపేట–యాదాద్రి

# నిబంధనలు ఉల్లంఘిస్తే సెంటర్ ఇంచార్జీలపై సస్పెన్షన్ వేటు

## వారం రోజుల్లో ధాన్యం సేకరణ పూర్తి చేయాలి
## కలెక్టర్ చంద్రశేఖర్ ఆదేశం

**ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం**



చండూరు రెవెన్యూ డివిజన్ పరిధికో రానున్న వారం, పది రోజుల్లో దాన్యం సేకరణను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఆదేశించారు. మంగళవారం అయన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ తో కలిసి చండూరు ఆర్డీవో కార్యాలయంలో ధాన్యం సేకరణ పై సంబంధిత శాఖల అధికారులు, తాసిల్దార్లు, ఏటీఎంలు, పి ఏ సి ఎస్ కేంద్రాల ఇంఛార్జీలు ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ట్యాగింగ్ చేసిన మిల్లులకే ధాన్యం పంపించాలని, అలా కాకుండా ఇతర మిల్లులకు పంపిస్తే సంబంధిత సెంటర్ ఇంచార్జిలను సస్పెండ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. బుధవారం నుండి కనీసం 40 లారీలు ఏర్పాటు చేసి డివిజన్ పరిధిలోని ధాన్యాన్ని మిల్లులు పంపించేందుకు వినియోగించాలన్నారు. డివిజన్ లో 37వేల 300 మెట్రిక్ టన్నుల ధాన్యానికి గాను 17వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడం జరిగిందని, మరో 21 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉందని, మునుగోడు మండలంలో అత్యధికంగా ధాన్యం సేకరించాల్సి ఉందని చెప్పారు. లారీల కొరత లేకుండా ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం లారీలు ఏర్పాటు చేయాలని ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్రతి తహసిల్దారు 10 లారీలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్పోర్ట్ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రతిరోజు అవసరమున్న కేంద్రాలకు లారీలు వెళ్లేలా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి ట్యాబ్ ఎంట్రీ వెంటనే వేయాలని, ఇప్పటివరకు ధాన్యం అమ్మిన రైతుల ధాన్యం వివరాలు బుధవారం మధ్యాహ్నం లోగా టాబ్ ఎంట్రీ పూర్తి చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని పరిశీలించి రైతు సమక్షంలోనే తూకం వేసి మిల్లులకు పంపించాలని, కొనుగోలు కేంద్రంలో వచ్చిన తూకానికి, మిల్లుల వద్ద తూకానికి తేడా రాకూడదని చెప్పారు. గ్రేడ్ ఏ, కామన్ వెరైటీలు వేరువేరుగా పంపించాలని, ఎట్టి పరిస్థితుల్లో వాటిని కలిపి పంపించకూడదన్నారు. దగ్గర మిల్లులకు రెండు, మూడు ట్రిప్పులు పంపించాలని, మిర్యాలగూడ లాంటి దూర ప్రాంతానికి ఒక ట్రిప్ లారీలు పంపించాలన్నారు. రానున్న వారం, పది రోజులు ప్రతిరోజు ఉదయం 5 గంటలకే లారీ అవసరం ఉన్న సెంటర్ ఇన్చార్జీలు ఒక మనిషిని తీసుకుని ఆర్టీవో ఏర్పాటు చేసిన పాయింటు వద్దకు వెళ్లి లారీలు తీసుకుని సెంటర్ కు వెళ్లి ధాన్యం లోడ్ చేసి మిల్లులకు పంపించాలన్నారు. లారీల చెల్లింపులకు తహసిల్దార్ ల వద్ద అడ్వాన్సు నిధులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులు కూడా వెంటనే చేయాలన్నారు. ఈ నెల 16, 17, 18 తేదీలలో వర్షసూచన ఉన్నందున ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని తరలించడం వేగవంతం చేయాలని చెప్పారు. ధాన్యం సేకరణ పూర్తయ్యే వరకు అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని చెప్పారు. ధాన్యం సేకరణపై పత్రికలలో వచ్చే వ్యతిరేక వార్తలకు అధికారులు తక్షణమే స్పందించి వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ పలు సూచనలు చేశారు. చండూరు ఆర్డీవో శ్రీదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాంపతి నాయక్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం ,జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## వెంకిర్యాలలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



**అక్షర కలం బీబీనగర్**

హనుమాన్ జయంతి వేడుకల సందర్భంగా మంగళవారం బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో వేద బ్రాహ్మణుల చేత ఘనంగా హోమాలు, పూజలు, శోభాయాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో కసిరెడ్డి పెద్ద నారాయణరెడ్డి కుమారులు వెంకటరెడ్డి, జగన్మోహన్ రెడ్డి ల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీబీనగర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు అధ్యక్షులు ఎరుకలి సుధాకర్ గౌడ్, బిఆర్ఎస్ బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు పిట్టల అశోక్, గ్రామ ఉప సర్పంచ్ జిల్కపల్లి లక్ష్మీనారాయణ, గ్రామ పాలక మండలి సభ్యులు , బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి, తూనికల కొలతల రిటైర్డ్ అసిస్టెంట్ కమిషనర్ మర్నిని సంజీవరావు, వెంకిర్యాల మాజీ ఎంపీటీసీ జాన లావణ్య మల్లేష్ , నాయకులు సోము రమేష్ కురుమ, బచ్చు అశోక్ గుప్తా, బచ్చు కైలాసం గుప్తా, బచ్చు శివకుమార్ గుప్తా, డబ్బికార్ రాజేశ్వర్, మడుపు రాకేష్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ ఆంజనేయుని ఆశీస్సులు ఉండాలి : ప్రభుత్వ విప్ వేముల వీరేశం



**అక్షర కలం : చిట్యాల**

శ్రీ హనుమాన్ స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆకాంక్షించారు. మంగళవారం హనుమాన్ జయంతిని పురస్కరించుకుని చిట్యాల మండలం వెలిమినేడు శివారులో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాన్ని ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం దేవస్థాన అర్చకులు ఆయనకు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరూ పాడిపంటలతో, సౌభాగ్యాలతో వెల్లివిరియాలని ఆ అంజనీపుత్రుడిని వేడుకున్నట్లు తెలిపారు. భక్తిభావం మనిషికి మానసిక ప్రశాంతతను ఇస్తుందని, ధర్మబద్ధమైన సమాజ నిర్మాణానికి ఆధ్యాత్మికత తోడ్పడుతుందని పేర్కొన్నారు. ?ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం, ఫోరం ప్రధాన కార్యదర్శి ఆవుల సునీత యాదయ్య, ఏఎంసి చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, అంతటి నరసింహాతో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

**యాదాద్రి భువనగిరి అక్షర కలం**

పంచాయతీ రాజ్ కమీషనర్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశానుసారం జిల్లా పరిషత్తు మరియు మండల పరిషత్తుకు సంభందించిన 15 వ ఆర్థిక సంఘం, స్టేట్ మ్యాచింగ్ గ్రాంట్ పనుల ప్రగతి పై, సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ రూల్ – 2026 పై అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు ఆధ్వర్యములో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య




కార్య నిర్వాహణాధికారి శోభారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్ వివిధ గ్రాంట్ ల పనులపై సమీక్షించారు. ఈ సమావేశంలో వివిధ మండలాల మండల ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ



**మందమర్రి, మే 12 అక్షర కలం:**

పట్టణంలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో సమ్మర్ క్యాంపుకు హాజరవుతున్న విద్యార్థులకు మండల తహశీల్దార్ సతీష్ కుమార్ శర్మ మిఠాయిలు పంపిణీ చేశారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, హనుమాన్ జయంతిని పురస్కరించుకొని విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థిని, విద్యార్థులు వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని తమ మేధస్సును పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా హనుమాన్ జయంతి వేడుకలు




**మందమర్రి, మే 12 అక్షర కలం:**

హనుమాన్ జయంతి వేడుకలు పట్టణం, మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం, మార్కెట్ లోని హనుమాన్ ఆలయంతో పాటు యాపల్, రామన్ కాలనీ, మారుతి నగర్ తదితర ప్రాంతాల్లోని హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భక్తులు వేకువ జాము నుండే ఆలయాలకు పోటెత్తడంతో ఆలయాలు భక్తులతో, హనుమాన్ మాలధారణ స్వాములతో కిక్కిరిసి పోయాయి. ఆలయాల్లో మన్యుపాశుపతం, పంచముఖి ఆంజనేయ హవనం, మహా పూర్ణాహుతి, కుంభ సంప్రోక్షణ వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయా ఆలయాల్లో ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## తీర్మాన ప్రతి సమర్పించడంలో ఆలస్యంపై సర్పంచ్ కు షో కాజ్ నోటీసు జారీ.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 12:**



ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి సంబంధించిన గ్రామపంచాయతీ తీర్మానం ప్రతిని సమర్పించడంలో జాప్యంపై చెన్నూరు మండలం సోమనపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తోకల మల్లేష్ కు షో కాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ప్రాజెక్టుకు ప్రాధాన్యతనిచ్చి, జిల్లాలోని చెన్నూరు మండలం సోమన్‌పల్లి గ్రామ పంచాయతీలో మంజూరు చేసి పాఠశాల నిర్మాణానికి తగినంత నిధులను విడుదల చేస్తుందని తెలిపారు. పాఠశాల నిర్మాణానికి అవసరమైన గ్రామ పంచాయతీ తీర్మానం ప్రతిని సమర్పించడంలో విపరీతమైన జాప్యం జరుగుతున్నట్లు గమనించడం జరిగిందని, ఈ విషయమై సరైన వివరణ కోరుతూ నోటీసు జారీ చేయడం జరిగిందని, సకాలంలో వివరణ అందించని పక్షంలో తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 37(5) చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## రైస్ మిల్లర్లు దాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు



**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 12:**

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం దిగుమతి ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. మంగళవారం జైపూర్ మండలం ఇందారంలోని జయలక్ష్మి రైస్ మిల్లు, మందమర్రి మండలం అందుగులపేటలోని వెంకటేశ్వర రైస్ మిల్లులను సందర్శించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వి రాములు మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాల నుండి కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, రైతుల సౌకర్యార్థం కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు, నీడ, తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా నిర్వహించాలి.

**అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**

వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా సజావుగా కొనుగోలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ (రెవిన్యూ) సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు విషయంపై మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలువురు మంత్రులతో, సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద గన్ని సంచుల కొరత లేకుండా, రవాణా, హమాలీల, తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. కొనుగోళ్ల విషయంలో ఎలాంటి సమస్య వచ్చిన



పరిష్కరించేందుకు సంబంధిత జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖల అధికారులు బాధ్యత వహించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు వేచి ఉండే పరిస్థితి లేకుండా త్వరితగతిన ధాన్యమును కొనుగోలు చేయాలన్నారు. తమకు కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకుండా ఇబ్బంది పెట్టే మిల్లర్స్, కాంట్రాక్టర్లపై తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హెచ్చరించారు. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ వీసీ అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యంను మిల్లులకు తరలించేందుకు లారీల కొరత లేకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ గోదాములు సరిపోకుంటే ప్రైవేట్ గోదాములను కూడా అద్దెకు తీసుకొని ధాన్యాన్ని భద్రపరచాలన్నారు. అవసరమైతే రైతు వేదికలు, ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా అవసరమైన టార్పాలిన్ లను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. సంబంధిత జిల్లా అధికారులు ధాన్యం కొనుగోలు విషయంలో బాధ్యత వహించాలని, నిబద్ధతతో పనిచేసి రైతులకు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం అవ్వకుండా చూడాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, డిఏఓ వీరప్ప, సక్రియ నాయక్, మార్క్ఫెడ్ డీఎం చంద్రమౌళి, డిఆర్డిఓ ముషాహిదా బేగం, మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ధన్వాడ గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ:

– కెంచే కుసుమ యాదయ్య పుత్రుడు జన్మదిన సందర్భంగా ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా, రిపోర్టర్, మే 12)

ధన్వాడ, మే 12:నారాయణపేట జిల్లా మండల కేంద్రమైన ధన్వాడలో గ్రామపంచాయతీ సిబ్బంది మర్యాదగా గుర్తించబడిన కార్యక్రమం మంగళవారం జరిగింది. స్థానిక నాయకుడు కెంచే కుసుమ యాదయ్య పుత్రుడు కీ.శే.నరసింహరాజు జన్మదిన వేళ్ళలో పంది రామచంద్రయ్య చేతుల మీదుగా గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ చేశారు. ప్రతి ఏడాది ఇదే విధంగా జరుగుతున్న ఈ సంప్రదాయాన్ని ఈసారి కూడా ఎస్వి ఫ్యాషన్ వరల్డ్ ఆధ్వర్యంలో విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ జ్యోతి రామచంద్రయ్య మాట్లాడుతూ, "గ్రామపంచాయతీ సిబ్బంది మా గ్రామాభివృద్ధికి అమోఘ పాత్ర పోషిస్తున్నారు. వారి సేవలను గౌరవించడానికి ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని చేయాలి. కెంచే రఘురాజ్ గారి మనస్ఫూర్తిని అభినందిస్తూ శాలువతో సత్కారం చేస్తున్నాము" అని అన్నారు. సర్పంచ్ ఈ సందర్భంగా కెంచే రఘురాజ్‌కు పట్టు శాలువ అందజేశారు.ఈ కార్యక్రమంలో పంది రామచంద్రయ్య, మాకం సురేందర్, మాకం ద్వీపక్ రాజ్, కృష్ణ తదితర గ్రామపంచాయతీ సిబ్బంది, స్థానికులు పాల్గొని సంతోషం వ్యక్తం చేసుకున్నారు. ఈ దుస్తుల పంపిణీ గ్రామంలో సామాజిక బాంధవ్యాలను మరింత బలోపేతం చేస్తూ, సిబ్బంది మధ్య ఉత్సాహాన్ని రేకెత్తించింది.

# రేవంత్ రెడ్డి పాలనలో ఆడబిడ్డలకు న్యాయం జరగదా?

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 12)



మైనర్ బాలికపై అత్యాచారం చేసిన బీజేపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి బగీరథ్ ను పోలీసులు ఎందుకు అరెస్టు చేయడంలేదని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ప్రశ్నించారు.మంగళవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో ఆడబిడ్డలకు న్యాయం జరగదని మరో సారి నిరూపితమయ్యిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బలిసినోడికి ఒక న్యాయం! ఇతరులకు మరో న్యాయమా అంటూ ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి బీజేపీ తో ఉన్న రహస్య ఒప్పందంలో భాగంగానే బండి సంజయ్ కొడుకును కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఓట్ల కోసం నిత్యం హిందువుల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు ఒక హిందూ మైనర్ బాలికకు అన్యాయం జరిగితే ఎందుకు నోరు మెదపడంలేదన్నారు. తక్షణమే బండి భగీరథను పోక్సో చట్టం ప్రకారం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఖమ్మం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం!

## ఇద్దరు సజీవ దహనం!

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో మంగ ళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది,




ఈరోజు తెల్లవారు జా మున వైజాగ్ నుంచి మహారాష్ట్ర, వెళ్తున్న బొగ్గు లారీ అదే విధంగా... మర్రిపేడ, నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న ఆలుగడ్డ లోడు లారీ తిరుమలయపాలెం మండలం మేకల తండా స్టేజి వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి.. ఈ ప్రమాదంలో రెండు లారీలు నుజ్జునుజ్జు కాగా..ప్రమాద దాటికి బొగ్గు లోడుతో ఉన్న లారీలో మంటలు చెలరేగాయి, క్షణంలో మంటలు వ్యాపించి ఇద్దరు సజీవ దహనం అయ్యారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు, ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గంటల పాటు శ్రమించి మంటలను అదుపు లోకి తెచ్చారు. గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం సమీ పంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదం కార ణంగా ఖమ్మం– వరంగల్ ప్రధాన రహదారిపై కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచి పోయింది. పోలీసులు క్రేన్ల సహాయంతో ధ్వం సమైన వాహనాలను పక్కకు తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. బొగ్గు, కెమికల్స్ లేదా పెట్రోల్ వంటి మండే స్వభావం గల లోడుతో ప్రయాణించే వాహ నాలు అతివేగంతో వెళ్లడం ఇలాంటి ఘో రాలకు దారితీస్తోంది. ఎదురెదురుగా వచ్చే వాహనాల విషయం లో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యం గా మలుపుల వద్ద వేగం తగ్గించాలని రవాణా శాఖ అధికా రులు సూచిస్తున్నారు.

# నీట్ పేపర్ లీకుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం.

అక్షర కలం / భద్రాచలం



రాజస్థాన్ రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ పేరుతో అధికారంలో ఉన్న బిజెపి నీట్ పరీక్ష పేపర్ ను లీక్ చేసి ఇరవై రెండు లక్షల మంది విద్యార్థుల జీవితాలతోచెలగాటాలుఆడుతున్నారని సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుఎంబి.నర్సారెడ్డి,విమర్శించారు.ఈనెలవ యాడోతేదీనదేశవ్యాప్తంగా జరిగిన నీటి పరీక్ష ఇరవై రెండు లక్షల మంది విద్యార్థులు రాసారనిఅన్నారు.కేంద్రంలోరాజస్థాన్లో అధికారులు ఉన్న బిజెపి ఎన్డీఏ సర్కార్ నీట్ పేపర్లను లీక్ చేసి ఇప్పుడు అర్ధాంతంగా పరిష రద్దు చేయడం దుర్మార్గమని ఆయన విమర్శించారు.కేంద్రంలోబిజెపి అధికారం చేపట్టిన నాటినుండి అనేక రకాల ఎనభై తొమ్మిది పరీక్ష పత్రాలు లీకైనవని నర్సారెడ్డి గుర్తు చేశారు. ప్రధానంగా బిజెపి పాలిత రాష్ట్రాలైన రాజస్థాన్ గుజరాత్ ఉత్తరప్రదేశ్ లోని అత్యధికంగా జాతీయ పరీక్ష పత్రాలు లీక్ అవుతున్నాయని అన్నారు.బిజెపి చేస్తున్న లీక్ రాజకీయాలతో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 12:



రాష్ట్రంలోని రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర మంత్రులు వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ధనసరి అనసూయ (సీతక్క), తుమ్మల నాగేశ్వర్ రావు, ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రభుత్వ నిర్దేశిత విధానాల ప్రకారం సజావుగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ధాన్యం రవాణాలో జాప్యం లేకుండా చూడాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గోనె సంచులు, టార్పాలిన్లు, క్లీనింగ్ మెషీన్లు, ఇతర అవసరమైన పరికరాలు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. హమాలీల సమస్యలు రాష్ట్రంలో ఎక్కడ తలెత్తకుండా గుత్తేదారులు ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహించిన పక్షంలో క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలలో లక్ష్యాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని, సమస్యలు ఉన్న కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద గ్రామ స్థాయి అధికారులను ప్రత్యేకంగా నియమించాలని తెలిపారు. ప్రతి జిల్లాలో కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గోదాములు అందుబాటులో లేని ప్రాంతాలలో తాత్కాలికంగా ఫంక్షన్ హాళు ,, కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లు వంటి ప్రదేశాల్లో ధాన్యాన్ని నిల్వ ఉంచే ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లారీలు అందుబాటులో లేని చోట ట్రాక్టర్లు, ఇతర రవాణా వాహనాలను వినియోగించి ధాన్యం రవాణా చేయాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ రైతులకు తగిన సూచనలు అందించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ప్రతికూల వార్తలు వెలువడిన సందర్భంలో వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ల పేరుతో వెంటనే రిజాయిండర్లు విడుదల చేయాలని సూచించారు. వరిధాన్యం కొనుగోలు తప్పనిసరిగా కొనుగోలు కేంద్రాల ద్వారానే జరగాలని, నేరుగా మిల్లులకు తరలించే చర్యలు చేపట్టవద్దని మిల్లర్లకు వివరించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టోకెన్ వ్యవస్థ, రసీదు విధానం ప్రభుత్వ నిర్దేశిత విధానాల ప్రకారం అమలు చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, జిల్లా పౌర సరఫరా అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా సహకార అధికారి సత్యనారాయణ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి జాప్యం లేకుండా ప్రతిరోజూ నివేదికలు పంపించాలని, క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తూ, కొనుగోలు సజావుగా కొనసాగేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేయాలని తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన ప్రకారంగా గోదాములు, రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, లారీలతో పాటు ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ప్రభుత్వ నిర్దేశిత విధానాలను అవలంబించాలని తెలిపారు. లారీలు, హమాలీ కొరత లేకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విలేజ్ గా రఘునాథపాలెం ను అభివృద్ధి చేయాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

కమ్యూనిటీ భవనాలపై కూడా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయాలి

సెన్సస్--2027 సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలి

తప్పుడు సమాచారం ఇవ్వకుండా సరైన వివరాలు నమోదు చేయాలి

రఘునాథపాలెం గ్రామంలో సోలార్ మోడల్ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



జిల్లాలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించే దిశగా రఘునాథపాలెం గ్రామాన్ని సోలార్ రూఫ్ టాప్ వ్యవస్థ కలిగిన పైలట్ గ్రామంగా అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.రఘునాథపాలెం గ్రామంలో



అమలవుతున్న సోలార్ మోడల్ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ రూఫ్‌టాప్‌ల పురోగతిపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో మొత్తం 1081 మంది గృహజ్యోతి లబ్ధిదారులు ఉన్నారని, వారిలో 821 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేయడానికి అనుకూల పరిస్థితులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 110 ఇళ్లలో సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు పూర్తయిందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రఘునాథపాలెంను భవిష్యత్తులో "సోలార్ విలేజ్"గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రతి ఇంటికి కనీసం 2 కిలోవాట్ల సామర్థ్యంతో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్రామంలోని కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, ఇతర సామూహిక ప్రదేశాలపై కూడా సోలార్ రూఫ్‌టాప్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామంలో అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన అదనపు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సోలార్ రూఫ్‌టాప్‌ల ద్వారా ఉత్పత్తి అయ్యే అదనపు విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు.గ్రామంలో జరుగుతున్న సెన్సస్--2027 కార్యక్రమంపై కూడా కలెక్టర్ ఆరా తీశారు. జనగణన సిబ్బందికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రజలు సరైన సమాచారాన్ని అందించాలని, ఎటువంటి అపోహలకు లోనుకాకుండా తప్పుడు సమాచారం ఇవ్వవద్దని సూచించారు. జనగణన కారణంగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు ప్రభావితం కావని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రఘునాథపాలెం తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ వహీద్, సంబంధిత శాఖల అధికారులు, విద్యుత్ శాఖ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ దీక్ష ప్రసార సేవా సమితి వారి ఆధ్వర్యంలో. మజ్జిగ పంపిణీ కార్యక్రమం.

అక్షర కలం / భద్రాచలం



జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ ఈరోజు హనుమాన్ జయంతి సందర్భంగా రామాలయం లడ్డు కౌంటర్ఎదురుగా శ్రీరామ దీక్ష ప్రచార సేవా సమితి వారి ఆధ్వర్యంలోమజ్జిగపంపిణీకార్యక్రమం చేసినాము ఈ కార్యక్రమంలో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయం ఈవో.దామోదర్ రావు,చే ప్రారంభించబడినది ఈ యొక్క కార్యక్రమము నందు భారీ స్థాయిలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగినది ఈకార్యక్రమంలో శ్రీరామ దీక్ష ప్రచార సేవా సమితి వ్యవస్థాపకఅధ్యక్షులుకొండ.స్వామి, శ్రీరామ దీక్ష ప్రచార సేవా సమితి అధ్యక్షులుగండేపల్లి.హనుమ ంతరావు,కార్యదర్శి కోలే.దామోదర్ రావు, ఉపాధ్యక్షులుము రికిపూడి. గోపి,ట్రెజరీబెల్లంకొండ. వెంకటసత్యనారాయణ, సలహాదారులు సత్తి లింగం, కమిటీ సభ్యులుసతీష్,జగన్నాథం,గ శ్రీను,కొప్పుల.శ్రీను,విజయ్, తదితరులు పాల్గొనటం జరిగినది

## కౌన్సిలర్ దండు సారయ్య ఆధారం లేని ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయి.---- డానియల్, బడుగు సాంబమూర్తి, జాఫర్.

అక్షర కలం / ఇల్లెందు.



కౌన్సిలర్ దండు సారయ్య ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తదని ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డానియల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ జాఫర్, కో ఆప్షన్ మెంబర్ మడుగు సాంబమూర్తి తీవ్రంగా హెచ్చరించారు. ఈ సందర్భంగా కోఆప్షన్ సభ్యులు మడుగు సాంబ మూర్తి డానియల్ జాఫర్లతో కలిసి మాట్లాడుతూ కౌన్సిలర్ దండుసారయ్య కక్షగట్టి తన కుటుంబాన్ని ఆబాసుపాలు చేయడం సరికాదని అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇల్లందు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డానియల్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి జాఫర్ ర్లతో కలసి సాంబమూర్తి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకుల మీద గాని కార్యకర్తల మీద గాని ఇందిరమ్మ కమిటీ సభ్యుల మీద గాని ఆధారాలు లేకుండా ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని వారు హెచ్చరించారు.

# యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి... ఐటిడిఎ,పిఓ,బి.రాహుల్,

అక్షర కలం / భద్రాచలం

గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలలో చదివే చిన్నారులకు విద్యాభ్యాసం బేస్ లెవెల్ పునాది బలోపేతం కావడానికి ప్రవేశపెట్టిన ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం వలన చాలావరకు పిల్లల చదువు మెరుగైనందున ఈ సంవత్సరం కొద్దిగా మార్పులు చేర్పులతో ఉద్దీపకం వర్క్ బుక్ తయారీకి ప్రణాళికలు రూపొందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్,సంబంధిత ఎస్ సి ఆర్ పి లు ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం నాడు తన చాంబర్లో ఎస్ సి ఆర్ పిలు మరియు ఉపాధ్యాయులతో ఉద్దీపకం వర్క్ బుక్ తయారీకి ప్రణాళికలు రూపొందించడానికి ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ పన్నెండు న పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి ప్రస్తుతం నిర్వహిస్తున్న ఉద్దీపకం వర్క్ బుక్ లో మార్పులు చేర్పులు చేసి మూడో తరగతి పిల్లలకు వర్క్ బుక్ నిర్వహణ నిరంతరం చేస్తూ ఉండాలని,ఇంగ్లీష్ వర్క్ బుక్ లో కొద్దిగా స్టాండర్డ్ పెంచి పిల్లలకు అర్థమయ్యే రీతిలో సైంటిస్ట్, మహనీయులు,సైన్స్ అలాగే ప్రపంచానికి సంబంధించిన అంశాల వివరాలు పొందుపరిచి పిల్లలు చదవడం రాయడంతో పాటు సులభంగా అర్థం చేసుకుని మేధాశక్తిని పెంపొందించుకునేలా సంబంధిత ఉపాధ్యాయులు బృందాలుగా ఏర్పడి



యాక్షన్ ప్లాన్ తయారుచేసి ఆగస్టు ముప్పై ఒక్కటి వరకు ఉద్దీపకం వర్క్ బుక్ పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభమైన తర్వాత జూన్ ఇరవై వ తారీకు నాడు పిల్లలందరకు అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇంగ్లీష్ వర్క్ బుక్ లోని అంశాలు పిక్చర్ బేస్ లెవెల్ మాత్రమే ఉండాలని, తెలుగు వర్క్ బుక్ లోని అంశాలు చాలా వరకు మార్పులు చేర్పులు చేయాలని అన్నారు. అలాగే ఏడవ తరగతి ఎనిమిదో తరగతి చదువుతున్న పిల్లలకు కాంపిటేటివ్ పరీక్షలను దృష్టిలో పెట్టుకొని అర్థమయ్యే రీతిలో ప్రత్యేకంగా లెక్కలు మరియు ఇంగ్లీషులో వర్క్ బుక్ తయారుచేసి వారానికి రెండుసార్లు ప్రత్యేక తరగతులు నిర్వహించి పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధన జరిగేలా ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేయడం జరుగుతుందని అన్నారు. జిపిఎస్ పాఠశాల చిన్నారులతో పాటు ప్రైమరీ స్కూల్లో చదువుతున్న పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు పూర్తిస్థాయిలో అర్థం చేసుకొనివిద్యాభ్యాసంమెరుగుపరుచుకునేలసంబంధితఉపాధ్యాయులు,ఎస్ సి ఆర్ పి లు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలనిఅన్నారు.ఈకార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్,ఏ సి ఎం ఓ రమేష్,ఎస్ సి ఆర్ పి లు మరియుఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ నెలరోజుల ప్రత్యేక సభ్యత్వ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 12)

నారాయణపేట్, మే 12: జిల్లా కలెక్టర్ ప్రియాంక ఐఏఎస్ 'ప్రజావాణి హల్లో' కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ నెలరోజుల ప్రత్యేక సభ్యత్వ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చట్టబద్ధంగా ఏర్పడిన స్వచ్ఛంద సేవా సంస్థ. విపత్తుల సమయంలో ప్రజలకు సేవలందిస్తుంది. అందుకే ప్రజలు ఎక్కువగా సభ్యత్వం తీసుకొని సేవలు అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ కె. సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర రెడ్‌క్రాస్ ఎంసీ మెంబర్ శ్రీ ఆత్మరామ్, జిల్లా జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ కన్వీనర్లు శ్రీ జొన్నల సుభాష్, శ్రీ నందు పటేల్, రెడ్‌క్రాస్ ప్యాట్రాన్ జి.ఆర్.రెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్‌పర్సన్ శ్రీమతి మంజుల, సభ్యులు ఉమేష్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచవటి హనుమాన్ దేవాలయాన్ని కుటుంబ సభ్యులతో దర్శించుకున్న వంగ రాజేశ్వర్ రెడ్డి

అక్షర కలం సిద్దిపేట మే 12:



సిద్దిపేటరంగదాంపల్లి పంచవటి హనుమాన్ దేవాలయాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులతోకలిసిదర్శించుకున్నారుఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి ఘన స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకుని కుటుంబ సమేతంగా హారతిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆంజనేయ స్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, హనుమాన్ భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలసి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

అక్షర కలం సిద్దిపేట మే 12:

సిద్దిపేట రూరల్ మండలం చింతమడక గ్రామ రైతులు, ఉపాధి హామీ కూలీలతో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు మాట ముచ్చట. మూడు వారాల కూలీ డబ్బులు తమకు రాలేదంటూ మాజీ మంత్రి దృష్టికి తీసుకవచ్చిన ఉపాధి కూలీలు వడ్లు బి గ్రేడ్ కిందకు రాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన రైతులు కేసీఆర్ హయాంలోనే కొనుగోళ్లు బాగున్నాయని చెప్పిన రైతులు మళ్ళీ మంచి రోజులు రావాలని, కేసీఆర్ పాలన రావాలంటూ ఆకాంక్షించిన రైతులు బీఆర్ఎస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులకు, ఫాక్టరీలకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కట్ చేస్తున్నాడని చెప్పి రైతులు మళ్ళీ మనకు మంచి రోజులు వస్తాయని కేసీఆర్ మళ్ళీ వస్తారని మాజీ మంత్రి హరీష్ రావు ఈ సందర్భంగా రైతులకు, ఉపాది హామీ కూలీలకు చింత మడక ప్రజలకు భరోసా కల్పించారు.



# రాష్ట్రంలో ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్లపై సీఎం సమీక్ష

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి

## నిర్లక్ష్యం సహించేది లేదు... కలెక్టర్లు ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలి....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

రాష్ట్రంలో మొక్కజొన్న కొనుగోళ్లు , వరి ధాన్యం సేకరణ ప్రక్రియపై ముఖ్యమంత్రి మంగళవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ధాన్యం సేకరణ, మొక్కజొన్న కొనుగోళ్ల విషయంలో నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం ఏమాత్రం సహించబోదని స్పష్టం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,తుమ్మల నాగేశ్వర్ రావు, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి కొనుగోలు కేంద్రాల పరిస్థితిని నిరంతరం పరిశీలించాలని సూచించారు. గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని ఆదేశించారు. ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను ఒప్పందం మేరకు అందుబాటులో ఉంచని కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయడానికీ వెనకాడవద్దని పేర్కొన్నారు. వాహనాల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ కమిషనర్ కు ఆదేశించారు. సమస్య తీవ్రతను గుర్తించి జిల్లా కలెక్టర్లు తక్షణ చర్యలు చేపట్టాలని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సీఎం సూచించారు. గోదాముల కొరత ఉన్న ప్రాంతాల్లో రైతు బజార్లు, ఫంక్షన్ హాళ్లను తాత్కాలిక నిల్వ కేంద్రాలుగా వినియోగించాలని తెలిపారు. మొక్కజొన్న పంట అధికంగా పండే జిల్లాల్లో కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. కొనుగోళ్ల పురోగతిపై ఎప్పటికప్పుడు సీఎస్‌కు నివేదికలు పంపాలని ఆదేశించారు. ధాన్యం లోడింగ్‌లో జాప్యం లేకుండా స్థానిక హమాలీలను గుర్తించి వినియోగించుకోవాలని, ధాన్యం లోడ్ చేసిన వెంటనే రైతులకు రశీదులు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లారీల కొరత ఉన్న ప్రాంతాల్లో ట్రాక్టర్లు, ఇతర వాహనాలను వినియోగించాలని తెలిపారు. అకాల వర్షాల సమయంలో ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, శాశ్వత పరిష్కారాల కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ఆధారంగా రైతులను అప్రమత్తం చేసేందుకు మండల స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి ఒక అధికారిని నియమించాలని ఆదేశించారు. ప్రతి రైస్ మిల్లు వద్ద ఒక బాధ్యతాయుతమైన అధికారిని నియమించి పర్యవేక్షణ చేయాలని, మిషన్ మోడ్‌లో పనిచేస్తేనే సమస్యలు వేగంగా పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యక్ష పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. సంగారెడ్డి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ సంగీత, వ్యవసాయ, పౌర సరఫరాలు, డీఆర్‌డీఓ, మార్క్‌ఫెడ్, మార్కెటింగ్, సహకార, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లాల కలెక్టర్లతో సీఎం సమీక్ష సమావేశం,

అక్షర కలం నాగర్ కర్నూల్

రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేస్తూ, కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం హైదరాబాద్ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు, వరి ధాన్యం సేకరణపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దనసరి అనాసుయ సీతక్క, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ,పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు లతో కలిసి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి అదనపు కలెక్టర్ అమరేందర్, సంబంధిత శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ హాజరయ్యారు. కొల్లాపూర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని నాగర్ కర్నూలు, వనపర్తి జిల్లాల్లో సోమవారం నిర్వహించిన వరి కొనుగోళ్ల సమీక్ష సమావేశంలో పలు అంశాల వారీగా కొనుగోలు ప్రక్రియలో జరుగుతున్న సమస్యలపై సమీక్ష నిర్వహించి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి వివరించారు. ముఖ్యంగా జిల్లాలో గుర్తించిన సమస్యలు హమాలీలు, రవాణా సమస్యలను అధిగమించేలా మండల



స్థాయిలో వాట్సాప్ గ్రూపులు నిర్వహించేలా అధికారులకు ఆదేశాలు ఇచ్చామని, ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆ గ్రూపుల్లో వచ్చే సమస్యల సమాచారం ఆధారంగా వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇచ్చేలా అవకాశం ఉంటుందని మంత్రి వివరించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ,........ రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలు ధాన్యం కొనుగోలు ప్రక్రియను అత్యంత పకడ్బందీగా సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కి జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం, మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై సమగ్ర వివరాలను రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరిస్తూ, జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తోందని, జిల్లాలో రైతుల నుండి వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా, ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకున్నట్లు, జిల్లాలో ధాన్యం కొనుగోలు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని గత పది రోజులుగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయాలనే లక్ష్యంతో సంబంధిత శాఖల అధికారులతో పలు సమీక్షా సమావేశాలు నిర్వహించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో నాగర్ కర్నూల్ మార్కెట్ యార్డు ను నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు, స్థానిక ఎమ్మెల్యేతో కలిసి క్షేత్రస్థాయిలో తాను కూడా కలిసి పరిశీలించానని నేరుగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో ఏర్పాటుచేసిన ప్రతి కొనుగోలుకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి , కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు తలెత్తిన ఆ అధికారి పూర్తి బాధ్యత వహించి, ఆ సమస్యలను ఆ అధికారి స్థాయిలోనే పరిష్కరించేలా బాధ్యతలు అప్పగించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు, రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులు మరియు గోదాములకు సమయానికి తరలించేందుకు అవసరమైన హమాలీలను సమకూర్చడంతో పాటు రవాణా వ్యవస్థకు ఎలాంటి అంతరాయం లేకుండా లారీలను ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసినట్లు వివరించారు. కొనుగోలు కేంద్రాల్లో తేమ పరీక్షలు, తూకం ప్రక్రియ, చెల్లింపుల వ్యవస్థ వంటి అంశాల్లోనూ పటిష్ట పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులకు ఎలాంటి ఆలస్యం లేకుండా వారి పంటకు తగిన మద్దతు ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎక్కడా జాప్యం లేకుండా పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసేలా జిల్లా స్థాయి నుండి అవసరమైన మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ వివరించారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా 48 గంటల్లోనే బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదు జమ అయ్యేలా చర్యలు చేపట్టామని కలెక్టర్ వెల్లడించారు. రైతుల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత అధికారులతో నిరంతరం పర్యవేక్షిస్తూ పరిస్థితులను సమీక్షిస్తున్నామని చెప్పారు.

# మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి... సీఎం రేవంత్ రెడ్డి



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 12)

మొక్కజొన్న,ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు. మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు లతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను తో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలో స్థానిక హమాలీలను వంద శాతం వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎం లను పూర్తి స్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు 3 వేల 873 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని, రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ వెంకట్ రాములు, డిఎం సివిల్ సప్లై సైదులు, పౌర సరఫరాల శాఖ అధికారి బాల్ రాజ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# తొగరుపల్లి గ్రామ అభివృద్ధిని అడ్డుకుంటే ఖబర్దార్ కాంగ్రెస్ నాయకుల హెచ్చరిక



**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**

కొండాపూర్ మండలంలోని తొగరుపల్లి గ్రామంలో ఏర్పాటు అవుతున్న కంపెనీ నిర్మాణ పనులను అడ్డుకుంటూ యాజమాన్యాన్ని బెదిరిస్తున్నారని గౌరీరెడ్డి శ్రీధర్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోయారు. గ్రామంలో పరిశ్రమలు ఏర్పడి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కలగాలనే ఉద్దేశంతో మాజీ ఎమ్మెల్యే తూర్పు జయప్రకాశ్ రెడ్డి సహకారంతో కంపెనీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అయితే గౌరీరెడ్డి శ్రీధర్‌రెడ్డి రాత్రి వేళల్లో మద్యం సేవించి కంపెనీ సిబ్బందితో గొడవలకు దిగుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఈ నేపథ్యంలో కంపెనీ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో స్టేషన్‌కు పిలిపించి విచారణ నిర్వహించినట్లు చెప్పారు.విచారణ సందర్భంగా సంబంధం లేని అంశాలను ప్రస్తావిస్తూ రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదన్నారు. గతంలో భూమిలేని 95 మంది నిరుపేదలకు 418 సర్వే నంబర్‌లో పట్టాలు ఇవ్వడానికి జగ్గారెడ్డి ఆధ్వర్యంలో చర్యలు తీసుకున్నప్పటికీ, వాటిని అడ్డుకున్న వ్యక్తి గౌరీరెడ్డి శ్రీధర్‌రెడ్డేనని గ్రామస్థులే చెబుతున్నారని పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ స్వలాభం కోసం పనిచేస్తున్నాడని విమర్శించారు.తొగరుపల్లి గ్రామంలో ఆయన సర్పంచ్‌గా ఉన్న కాలంలో ఎలాంటి అభివృద్ధి జరిగిందో నిరూపించాలని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగ్గారెడ్డి సారథ్యంలో సుమారు రూ.2 కోట్ల నిధులతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి ఆటంకం కలిగించే విధంగా వ్యవహరించడం మానుకోవాలని హెచ్చరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరీరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి అధికారులను, పోలీసులను తప్పుదోవ పట్టిస్తూ స్వలాభం కోసం వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకుంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నాడని, పార్టీకి అతనితో ఎలాంటి సంబంధం లేదన్నారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ పేరును ఉపయోగించరాదని హెచ్చరిస్తూ, ఈరోజు నుంచే అతనిని కాంగ్రెస్ పార్టీ నుండి తొలగించినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ప్రెసిడెంట్ చాట్ల సిద్ధన్న, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, కొండాపూర్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్లారెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో 10 కే రన్...




**అక్షర కలం నాగార్జునసాగర్ / నందికొండ..**

నాగార్జునసాగర్, మే, 12: నాగార్జునసాగర్ ఎస్ పి ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం 10 కే రన్ ను నిర్వహించినట్లు ఎస్ పి ఎఫ్ నాగార్జునసాగర్ విభాగం అసిస్టెంట్ కమాండెంట్ బి.రాజు తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా ఎస్ పి ఎఫ్ డైరెక్టర్ జనరల్ స్వాతి లక్రా, జోన్ డి ఐ జి మాధవరావు ఉత్తర్వుల మేరకు నాగార్జునసాగర్ లోని పైలన్ కాలనీ జెన్కో చీఫ్ ఇంజనీర్ కార్యాలయం నుండి 420 గ్యాలరీ వరకు జెన్కో మరియు నాగార్జునసాగర్ డ్యామ్ ఎస్ పి ఎఫ్ సిబ్బంది ఈ 10 కె రన్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ పి ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజు మాట్లాడుతూ ఫిజికల్ ఫిట్నెస్, మానసిక ప్రశాంతత కోసం నడక తప్పనిసరి అని, మంగళవారం నిర్వహించిన 10 కే రన్ కార్యక్రమంలో జెన్కో మరియు నాగార్జునసాగర్ డ్యామ్ ఎస్ పి ఎఫ్ అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ పి ఎఫ్ జెన్కో ఆర్ఐ ప్రతాప్ నాయుడు, సాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ ఆర్ఐ శ్రీనివాసరావు మరియు జెన్కో, సాగర్ డ్యాం ఎస్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిభా పూలే ప్రతిభా పురస్కారం అందుకున్న బొమ్మిడి అమూల్యా రెడ్డి

**అక్షర కలం సిద్దిపేట మే 12:**

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని నర్మేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి బొమ్మిడి అమూల్యా రెడ్డి మహాత్మా జ్యోతిబా పూలే పురస్కారం అందుకున్నారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన బొమ్మిడి లలిత, మాధవరెడ్డి దంపతుల కూతురు పెద్ద కుమార్తె బొమ్మిడి అమూల్యారెడ్డి నర్మేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్.ఎస్.సి. చదివింది. గత మార్చి 14 వ తేదీ నుంచి ఏప్రిల్ 15 వ తేదీ వరకు జరిగిన ఎస్సెస్సీ 2026 పబ్లిక్ పరీక్షలు రాసింది. ఏప్రిల్ 30వ తేదీన ప్రకటించిన ఫలితాల్లో 600 మార్కులకు 587 మార్కులు సాధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థుల్లో జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులు పొందింది. జిల్లా టాపర్‌గా నిలిచి ప్రతిభ కనబరిచిన అమూల్యా రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం మహాత్మా జ్యోతిరావు పూలే ప్రతిభ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిభా పురస్కారాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా టాపర్ బొమ్మిడి అమూల్యా రెడ్డికి నాగర్ కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లు రవి చేతుల మీదుగా "మహాత్మా జ్యోతిబా పూలే ప్రతిభ పురస్కారం" అవార్డు అందజేశారు.ఈ కార్యక్రమంలో అమూల్యారెడ్డితో పాటు, ఆమె తల్లిదండ్రులు బొమ్మిడి లలిత, మాధవరెడ్డి, నర్మేట జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణలు నాగర్ కర్నూలు ఎంపీ డాక్టర్ మల్లు రవి సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభకు ఉపాధ్యాయుల కృషి ఎంతో కీలకమని పేర్కొన్నారు. అమూల్యారెడ్డికి అవార్డు లభించడంతో పాఠశాలకు, మండలానికి మంచి గుర్తింపు లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.






# మిల్లులలో వరి ధాన్యాన్ని జాప్యం చేయకుండా 12 గంటల లోపుదిగుమతి చేసుకోవాలి.. జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**అక్షర కలం సిద్దిపేట మే 12:**

మిల్లులలో వరి ధాన్యాన్ని దిగుమతిలో జాప్యం కాకుండా వచ్చిన 12 గంటల లోపు దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి మిల్లర్ యజమానులను ఆదేశించారు. మంగళవారం సిద్దిపేట జిల్లా సిద్దిపేట పట్టణం హనుమాన్ నగర్ లోని రాజీవ్ రహదారి పక్కన గల జగదాంబ ఇండస్ట్రీస్, మందపల్లి లో లక్ష్మీ శ్రీనివాస ఆగ్రో ప్రొడక్ట్స్, చిన్నకోడూరు మండలం రామునిపట్ల గ్రామంలో శివ పార్వతి రైస్ మిల్, మల్లారం గ్రామాల్లోని రామాంజనేయ మిల్ లలో ధాన్యం దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు సజావుగా జరగాలంటే లారీలు ట్రాక్టర్ లలో మిల్లులకు పంపించిన ధాన్యాన్ని దిగుమతిలో జాప్యం చేయకుండా వెనువెంటనే దిగుమతి చేసుకోవాలని మిల్లర్ యజమానులను ఆదేశించారు. మిల్లుకు వచ్చిన వాహనాలు



12 గంటల లోపు దిగుమతి చేసుకోవాలని లేనియెడల జరిమానా విధించాలని సివిల్ సప్లై అధికారులకు ఆదేశించారు.దిగుమతిలో జాప్యం కాకుండా ఎక్కువమంది హమాలీలను అందుబాటులో ఉంచుకోవాలని రోజు 30, 40 మంది హమాలీలు ఉండేలా తప్పనిసరిగా మెయింటైన్ చెయ్యాలని ఆదేశించారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన వర్ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని ప్రవేటుగా కొనుగోలు చేసిన ధాన్యాన్ని తర్వాత దింపుకోవాలని తెలిపారు.ధాన్యం దిగుమతి కాగానే మిల్లర్ అక్నాలెజ్మెంట్, ట్రక్ షిట్ జెనరేట్, ఓపిఎంఎస్ అప్లోడ్ పెండింగ్ ఉంచకుండా వెంటనే పూర్తి చెయ్యాలని ఆదేశించారు. దిగుమతిలో జాప్యం కాకుండా రెవెన్యూ అధికారులను నియమించినట్లు వేగంగా దిగుమతి చెయ్యాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా సివిల్ సప్లై అధికారి తనూజ, జిల్లా తూనికల కొలతల శాఖ అధికారి శివరంజని ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయానికి 10000/- పదివేల రూపాయలు విరాళం



**అక్షర కలం సిద్దిపేట మే 12:**

నంగునూరు మండలం సిద్ధన్నపేట గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదం వడ్డించారు.అలాగే ఆలయ అభివృద్ధి కోసం వంగ రాజేశ్వర్ రెడ్డి రూ.10,000/- పది వేల రూపాయలు విరాళంగా అందించి తన భక్తి చాటుకున్నారు. ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డిమాట్లాడుతూ హనుమాన్ స్వామి ఆశీస్సులతో ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆలయ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మరియు గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, హనుమాన్ దీక్ష స్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండగట్టుకు పోటెత్తిన అంజన్న భక్తులు...

## రామనామ జపంతో మారు మ్రోగిన కొండగట్టు అంజన్న క్షేత్రం...


## అంజన్న దర్శనానికి లక్షలాదిగా వచ్చిన హనుమాన్ దీక్ష సాములు

**జగిత్యాల మే 12 (అక్షర కలం)**

జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి జన్మదిన సందర్భంగా ఆలయంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకాలు ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల మూడవ రోజు కొండగట్టులో కాషాయమయంగా మారింది... హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ రాష్ట్రాల నుంచి జిల్లాల నుంచి భారీ సంఖ్యలో హనుమాన్ దీక్ష పరులు కాలినడకలతో కొండగట్టుకు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో మాల విరమణ చేసుకుని స్వామివారిని దర్శించుకొని ఆశీస్సులు పొందుతున్నారు. ఉత్సవాల్లో భాగంగా యాగశాలలో ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామి విగ్రహానికి పాలాభిషేకం, పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించారు. అలాగే సీతారామచంద్ర స్వామి మూర్తులకు ప్రత్యేక పూజలను ఆలయ అర్చనలు చేశారు. ఆంజనేయ స్వామి జన్మదినాన్ని పురస్కరించుకుని అప్పుడే పుట్టిన బాల ఆంజనేయుడిగా భావిస్తూ



స్వామివారిని పూజల మధ్య ఊయలలో ఊపుతూ భక్తులు ప్రత్యేక సేవలు నిర్వహించారు. మూడు రోజుల పాటు కొనసాగిన హనుమాన్ జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా స్వామివారిని పల్లకిలో ఊరేగింపుగా తీసుకువచ్చి గర్భగుడిలో ప్రతిష్టించారు. దీంతో ఈ ఏడాది హనుమాన్ జయంతి ఉత్సవాలు వైభవంగా ముగిశాయి. హనుమాన్ దీక్ష స్వాములకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పర్యవేక్షణలో ఏర్పాట్లను చేశారు అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేక బందోబస్తును ఏర్పాట్లు చేశారు.



# బండి భగీరథ్ దిష్టిబొమ్మ దగ్ధం

## పోక్సో నిందితుడుగా ఉన్న బండి బహిరత్ ను వెంటనే అరెస్ట్ చేయాలి

## బండి సంజయ్ రాజీనామా చేయాలి







**అక్షర కలం సిద్దిపేట మే 12:**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఈరోజు విద్యార్థి, మహిళా, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించి, పోక్సో కేసులో నిందితుడిగా ఎఫ్ఐఆర్ నమోదైన బండి భగీరథ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల అభిషేక్ భాను, ఆముదాల రంజిత్ రెడ్డి, ఏఐడి డబ్ల్యు ఏ జిల్లా ఉపాధ్యక్షురాలు జాలిగప్ప శిరీష మాట్లాడుతూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.చట్టాలు పేద ప్రజలకేనా..? అధికార పార్టీల వాళ్లకు ప్రత్యేక రాజ్యాంగమా..?" అని ప్రశ్నించారు.సామాన్య యువకుడిపై కేసు నమోదైతే గంటల్లో అరెస్ట్ చేసే పోలీసులు అధికార పార్టీకి చెందిన వారిపై మాత్రం ఎందుకు మౌనం వహిస్తున్నారని మండిపడ్డారు. పోక్సో వంటి అత్యంత సున్నితమైన కేసుల్లో కూడా రాజకీయ ప్రభావం పనిచేస్తే ప్రజలు చట్టంపై నమ్మకం ఎలా పెంచుకుంటారని ప్రశ్నించారు. "మహిళల గౌరవం గురించి సభల్లో ఉపన్యాసాలు ఇచ్చే బీజేపీ నాయకత్వం... ఇలాంటి ఘటనలపై ఎందుకు నోరు మెదపడం లేదు..?" అని నిలదీశారు.బీజేపీ మౌనం దేనికి సంకేతంమహిళలపై జరుగుతున్న అన్యాయాల విషయంలో స్పందించని నాయకత్వం సమాజానికి ఏ సందేశం ఇస్తోంది.అని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజలు మహిళల గౌరవాన్ని కాపాడే సంస్కృతిని నమ్ముతారని అధికార అహంకారంతో కేసులను మేనేజ్ చేసే రాజకీయాలను తెలంగాణ సమాజం ఎప్పటికీ అంగీకరించదన్నారు.మైనర్ బాలిక కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించి, రాజకీయ ఒత్తిళ్లు లేకుండా వేగవంతమైన విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ నైతిక బాధ్యత వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.పోక్సో కేసు నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలి. బండి సంజయ్ వెంటనే రాజీనామా చేయాలి.మైనర్ బాలిక కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించాలి.రాజకీయ ఒత్తిళ్లు లేకుండా వేగవంతమైన విచారణ జరపాలి.మహిళలపై నేరాల విషయంలో అధికార పార్టీలకు ప్రత్యేకరక్షణఇవ్వకూ డదు.అధికార మదంతో చట్టాన్ని తొక్కేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరు.బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రజా పోరాటం ఆగదు!తెలంగాణ గడ్డపై మహిళల గౌరవాన్ని అవమానించే రాజకీయాలకు చోటు లేదు!" కార్యక్రమంలో అయిత్వ జిల్లా నాయకురాలు బాలమణి ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నవదీప్,హర్షవర్ధన్,కిరణ్,ఉత్తేజ్, కృష్ణ,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభకు ఎమ్మెల్యే యెన్నం ప్రశంసలు

**మహబూబ్‌నగర్, మే 12 (అక్షరకలం):**

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తూ తమ ప్రతిభను చాటుతున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో హన్వాడ మండలం కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు సి. చరణ్ కుమార్ (473), డి. విజయలక్ష్మి (468), డి. రాకేష్ (452), ఎన్. అక్షయ (443), పి. కార్తిక్ (431)లను అభినందించి మెమొంటోలు అందజేశారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల అంకితభావం ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని ఎమ్మెల్యే కొనియాడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. రాబోయే పదేళ్లలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే విద్యా రంగంలో అగ్రస్థానంలో నిలుస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. గతంలో విద్యా వ్యవస్థ నిర్లక్ష్యానికి గురైందని, తెలంగాణ ఏర్పాటైన వెంటనే



సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్లి ఉంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేదని వ్యాఖ్యానించారు. పేద విద్యార్థులు నాణ్యమైన విద్య అందుకోవాలన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు వెనుకబడిన, పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్, ఉపాధ్యాయులు సాయినాథ్, శ్రీనాథ్, వెంకటేష్, షాబుద్దీన్, కె. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక బద్ధంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ.. కలెక్టర్...

- కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిని మిల్లులకు తరలించాలి....
- ధాన్యాన్ని విల్లులకు తలించేందకు ప్రత్యేక చర్యలు....
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.....

మెదక్ /కొల్చారం మే 12(అక్షరకలం):-



కొనుగోలు అయిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ సంబందిత అధికారులను మంగళవారం ఒక ప్రకటన ద్వారా ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 21, 208 రైతుల నుంచి 1,00,534 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 9710 మంది రైతులకు 111.90.కోట్ల రూపాయలు చెల్లింపులు జరిగాయన్నారు.కొనుగోలు చేసిన ధాన్యం నిల్వలు లేకుండా వెను వెంటనే విల్లులకు తలించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. వేగవంతంగా రవాణా చేయుటకు దిశనిర్దేశం చేశారు. కొనుగోలు అయిన ధాన్యాన్ని సత్వరమే మిల్లులకు తరలించుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లారీ ల పైనే ఆధార పడకుండా అవసరమైతే ఇతరాత్ర వాహనాలను ద్వారా మిల్లులకు చేరవేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే రోజువారిగా కేంద్రాలో గల నిల్వలు, మిల్లులకు తరలించిన వివరాల నివేదికలను సమర్పించాలని కలెక్టర్ కొనుగోలు కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.ధాన్యాన్ని మిల్లులకు తరలించుటలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదని నిర్వాహకులకు కలెక్టర్ స్పష్టం చేశారు. గన్ని సంచులు, టార్పాలిన్లు సరిపడా అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో ఉండే ప్రతి దాన్యం గింజను మిల్లులకు తరలించే వరకు శ్రమించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తెవాలన్నారు. అలాగే ధాన్యాన్ని కొనుగోలు చేసిన వివరాలు , మిల్లులకు రవాణా చేస్తున్న ధాన్యం వివరాలను సంబంధిత రిజిష్టర్లలో పకడ్బందీగా నమోదు చేయాలని ఆదేశించారు.

## ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి నిధులతో మరికల్ 7వ వార్డులో అండర్ డ్రైనేజ్ పనులు ఫ్లాగ్ ఆఫ్ ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్,మే 12)

మరికల్, మే 12: నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి నిధుల నుండి మరికల్ గ్రామంలోని 7వ వార్డులో అండర్ డ్రైనేజ్ పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. మరికల్ గ్రామ సర్పంచ్ గూప చెన్నయ్య ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాన అతిథులుగా మరికల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెలగుంది వీరన్న, మరికల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కే. హరీష్ కుమార్, 1వ వార్డు సభ్యురాలు పెంటమీది రాజేశ్వరి రఘు, వార్డు సభ్యులు జి. గోవర్ధన్, బోయ కన్నా, ల్యాబ్ నరసింహ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సర్పంచ్ గూప చెన్నయ్య మాట్లాడుతూ, "ఈ పనులు పూర్తయ్యాక ఈ వార్డులో నీటి నిల్వలు, వర్షాల సమయంలో ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయి. ఎమ్మెల్యే స్వచ్ఛంద సహాయం గ్రామీణ అభివృద్ధికి మైలురాయి" అని పేర్కొన్నారు. మరికల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బెలగుంది వీరన్న మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక సదుపాయాలపై ప్రాధాన్యత ఇస్తోంది. ఇలాంటి పనులు గ్రామీణ ప్రజల జీవన నాణ్యతను మెరుగుపరుస్తాయి" అని అన్నారు. స్థానికులు ఈ అవకాశాన్ని స్వాగతించుతూ, "వర్షాకాలంలో రోడ్లు, ఇళ్లలోకి నీరు చేరకుండా ఈ డ్రైనేజ్ వ్యవస్థ దీర్ఘకాలిక పరిష్కారం" అంటూ ఆనందం వ్యక్తం చేశారు.

## రసాయన శాస్త్రంలో లీలా ప్రసాద్ కు పీహెచ్.డీ.

సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..



హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి లీలా ప్రసాద్ కౌతారపు డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'ద్రవ ఔషధ మోతాదు రూపాల నాణ్యతను అంచనా వేయడానికి డిజైన్ ద్వారా నాణ్యత దృష్ట్యా హరిత విశ్లేషణాత్మక పద్ధతి అభివృద్ధి' చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ.రత్నమాల మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ లీలా ప్రసాద్ డాక్టరల్ పరిశోధన, ఔషధ ద్రవ ఫార్ములేషన్ల కోసం సుస్థిరమైన, విశ్వసనీయమైన హరిత క్రోమోటోగ్రాఫిక్ విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు తెలియజేశారు. ఈ అధ్యయనం, ఔషధ విశ్లేషణలో పటిష్టత, విశ్వసనీయతను నిర్ధారించడానికి క్వాలిటీ బై డిజైన్ (క్యూబీడీ) సూత్రాలను ఏకీకృతం చేస్తూ, మెరుగైన కచ్చితత్వం, ఎంపిక సామర్థ్యం, సున్నితత్వం, పునరుత్పత్తి సామర్థ్యం ద్వారా విశ్లేషణాత్మక రసాయన శాస్త్రాన్ని ముందుకు తీసుకువెళ్లిందని పేర్కొన్నారు.ఈ పరిశోధన, సెరోటోనిన్ రిసెప్టర్ యాంటాగోనిస్ట్ ఫార్ములేషన్లు, మాస్ట్ సెల్ స్టెబిలైజర్లు, హిస్టమైన్ రిసెప్టర్ యాంటాగోనిస్టులు, లింకోసమైడ్ యాంటీబయాటిక్ ఇంజెక్టబుల్స్ విశ్లేషణలో, యాంటీబయాటిక్ లిక్విడ్ ఫార్ములేషన్లలో క్యాన్సర్ కారక, జన్యు విషపూరిత మలినాలను అతి తక్కువ స్థాయిలో నిర్ధారించడంలో, అలాగే ఫిజియోలాజికల్ ద్రావణాల స్థిరత్వ అధ్యయనాలలో గణనీయమైన తోడ్పాటును అందించినట్టు వివరించారు. ఈ అధ్యయనం, సుస్థిరమైన, వినూత్నమైన ఔషధ విశ్లేషణాత్మక పద్ధతుల దిశగా ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తోందన్నారు.డాక్టర్ లీలా ప్రసాద్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## నీట్ యూజీ 2026 పేపర్ లీక్‌తో 22 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అంధకారం..

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, మే 12)

నారాయణపేట, మే 12: జాతీయ స్థాయి మెడికల్ ప్రవేశ పరీక్ష (నీట్ యూజీ 2026) పేపర్ లీకేజ్ ఘటన సంచలనం సృష్టించింది. ఈ లీక్‌తో 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలు నాశనం అయ్యాయని, దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా అసమర్థమని నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ యు ఐ) జిల్లా అధ్యక్షుడు వింజమూరు దామోదర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ రోజు ఇక్కడ నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, "ఈ పేపర్ లీక్ విషయంలో పాల్పడిన నిందితులను తక్షణమే కఠినంగా శిక్షించాలి. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ( ఎన్ టి ఏ)ను పూర్తిగా తొలగించాలి. ఈ మొత్తం ఘటనకు పూర్తి బాధ్యత వహించి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలి" అని డిమాండ్ చేశారు. 2024, 2025 సంవత్సరాల్లో కూడా ఇదే విధంగా నీట్, యూజీసీ ఎన్ ఈ టి వంటి పరీక్షల్లో పేపర్ లీక్‌లు జరిగాయి. అప్పట్లో నిందితులను సరైన శిక్షలు విధించకపోవడం వల్లే ఇటువంటి సంఘటనాలు పదేపదే పునరావృతమవుతున్నాయని వింజమూరు దామోదర్ రెడ్డి ఆరోపించారు. "విద్యార్థుల భవిష్యత్తును రాజకీయ లాభాల కోసం బలిగొల్పుకుంటున్నారు. ఇది అసహ్యకరం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ ఎస్ యు ఐనేత మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారని, పరీక్షను మళ్లీ నిర్వహించాలని కేంద్రం ప్రకటించాలని కోరారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే తీవ్ర పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు.




## జనగణన ప్రతి పౌరుడి బాధ్యత

సమగ్రసమాచారం దేశాభివృద్ధికి పునాది....

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

జనగణన ప్రతి పౌరుడి బాధ్యత అని, సమగ్ర మరియు ఖచ్చితమైన సమాచారం దేశాభివృద్ధికి పునాదిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పేర్కొన్నారు.జనగణనపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో మంగళవారం జిల్లా కలెక్టరేట్ నుండి ఐబీ వరకు నిర్వహించిన "జనగణన అవగాహన మారథాన్ వాక్" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనగణనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు.జిల్లాలోజనగణన ప్రక్రియలో భాగంగా మే 10 వరకు స్వీయ గణన నిర్వహించగా, మే 11 నుంచి ఇంటింటి గణన ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తు న్నారని తెలిపారు.జనగణన సిబ్బందికి ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేశామని, ప్రజలు వారికి సహకరించాలని కోరారు. జనగణనలో సేకరించే వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.జనగణన ద్వారా ప్రభుత్వానికి ప్రజల సామాజిక,



ఆర్థిక పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఏర్పడి, సంక్షేమ పథకాల రూపకల్పన మరియు అమలులో ఉపయోగపడుతుందని తెలిపారు. దేశ అభివృద్ధికి ఖచ్చితమైన గణాంకాలు ఎంతో అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతి కుటుంబం సరైన వివరాలు అందించి జనగణన విజయవంతానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్



కలెక్టర్లు సంగీత, పాండు, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, రెవెన్యూ,పోలీస్ అధికారులు, తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఎన్యూమరేటర్లు, ఆశా వర్కర్లు,వివిధ కళాశాలల విద్యార్థులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, యువత,తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ మొదటి దశలోని గుర్తించి ముందులు వాడితే తగ్గుతుందని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ముప్పు రావచ్చు.... ఎమ్మెల్యే సంజయ్ కుమార్




జగిత్యాల మే 12 (అక్షర కలం)

పట్టణంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో మెడ్ వేవ్ క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష శిబిరం.ముందస్తుగా క్యాన్సర్ స్క్రీనింగ్ చేసుకోవడం వల్ల క్యాన్సర్ లక్షణాలను గుర్తించి వ్యాధిని తగ్గించుకోవచ్చునని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సహకారంతో మెడ్ వేవ్ క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష శిబిరం ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జగిత్యాల జిల్లా ప్రజలే కాకుండా చుట్టుపక్కల జిల్లాల నుండి ప్రజలు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, జీర్ణశయ క్యాన్సర్, నోటి క్యాన్సర్, అండాశయ క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, ఊపరితిత్తుల క్యాన్సర్, బ్లడ్ క్యాన్సర్ లకు మామోగ్రఫీ, పాప్ స్మియర్, బ్రెస్ట్ అల్ట్రాసౌండ్, ఎక్స్-రే, అబ్డామిన్ అండ్ పెల్విస్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. దాదాపు 15 నుండి 20 వేల విలువగల క్యాన్సర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ రావడానికి చిన్న పెద్ద అనే తేడా లేదని ప్రస్తుత ఆహార అలవాట్ల కారణంగా అందరికి వస్తుందని అన్నారు. మొదటి దశలోని గుర్తించి ముందులు వాడితే తగ్గుతుందని, నిర్లక్ష్యం చేస్తే ప్రాణాలకు ముప్పు రావచ్చుని చెప్పారు. ఇలాంటి ఉచిత క్యాన్సర్ పరీక్షలు నిర్వహించినప్పుడు పరీక్షలు చేయించుకోవడం వల్ల పేద ప్రజలకు ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. జంక్ ఫుడ్స్, మద్యపానం, దూమపానం, తంబాకు తినడం వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఆహార అలవాట్ల తో పాటు జీవనశైలిని మార్చుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మరియు మెడ్ వేవ్ ప్రతినిధులు తెలిపారు. తప్పకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో శ్రీనివాస్, ఐ.యం.ఎ. అధ్యక్షులు డా. హేమంత్, ప్రధాన కార్యదర్శి డా. ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి డా.సుధీర్, డా. మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, డా. కౌశిక్, డా.హారిక, నాయకులు పాల్గొన్నారు.

## భూనిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

మహబూబ్‌నగర్, మే 12. అక్షర కలం :



ఉదండాపూర్ భూనిర్వాసితుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, అర్హులైన ప్రతి కుటుంబానికి పునరావాసం, పరిహారం పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జడ్చర్ల నియోజకవర్గంలో మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా ఎక్కడా అంతరాయం కలగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఉదండాపూర్ భూనిర్వాసితుల =ఴ= ప్యాకేజ్, జడ్చర్ల మిషన్ భగీరథ నీటి సరఫరా అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూనిర్వాసితులకు అందాల్సిన పునరావాస సదుపాయాలు, పరిహారం చెల్లింపులు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రభుత్వం ప్రకటించిన =ఴ= ప్యాకేజ్‌ను అర్హులైన ప్రతి కుటుంబానికి ఎలాంటి వివక్ష లేకుండా అందించాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భూనిర్వాసితుల సమస్యలను సానుభూతితో పరిశీలించి, పెండింగ్ అంశాలను వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955